# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 05 డిసెంబర్ 2022

## ఫార్మేటీవ్-2 ఫలితాలను నిర్ణీత తేదీలోగా ప్రకటించాలి

### - ఆర్‌జేడీ మార్తాల వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలు



**కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:**

ఫార్మేటీవ్ అసెస్‌మెంట్-2 పరీక్షల ఫలితాలను విద్యార్థులకు నిర్ణీత తేదీల్లోగా ప్రకటించాలని పాఠశాల విద్య, కడప ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మార్తాల వెంకట కృష్ణారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 6వ తేదీ ఫార్మే టీవ్-2 పరీక్షలు పూర్తవుతున్నాయని, పాఠశాలలో నిర్వహించిన ఈ పరీక్షల పేపర్లను ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసి నిర్ణీత సమయంలో పలు వాటిని విద్యార్థినీ, విద్యార్థులకు ఇవ్వాలన్నారు. డిసెంబరు 2వ తేదీన నిర్వహించిన పరీక్ష పత్రాలను మూల్యాంకనం చేసి వాటిని విద్యార్థులకు డిసెంబరు 6వ తేదీన, డిసెబరు 3న నిర్వహించిన పరీక్ష పత్రాలను డిసెంబరు 7న, డిసెబరు 5వ తేదీ నిర్వహించి పరీక్ష పత్రాలను డిసెంబరు 9న విద్యార్థులకు తిరిగి అందజేయాలన్నారు. తద్వారా విద్యార్థులు తప్పులు సరిదిద్దుకునే అవకాశం ఉం టుందన్నారు. నిర్ణీత సమయంలోపు సమాధాన పత్రాలను విద్యార్థులకు అందజేసే విషయంలో మూ ల్యాంకనం తరువాత డిసెంబరు 12వ తేదీ లోపు మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేందుకు ప్రధానో పాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. డీఈవోలు, ఉప విద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

## రాజంపేటలో ఘనంగా గీతా జయంతి వేడుకలు



**రాజంపేట అర్బన్, డిసెంబరు 4 ప్రభాతవార్త**

రాజంపేట పట్టణంలో ఆదివారం గీతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ భగవాన్ గీతా సేవా సత్సంగ కమిటి ఆధ్వర్యంలో గీతా జయంతి వేడుకలను నిర్వహించారు. ఆలయ అర్చకుడు హరినాధ్‌శర్మ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మునికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు భగవద్గీతలోని 18 అద్యాయాలను పారాయణం చేశారు. ఈ సందర్భంగా సరస్వతి విద్యామందిరంలో విద్యార్థులకు నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. జ్ఞాపికలను, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, తుంగా వెంకటరమణారెడ్డి, బొట్టా రామచంద్రనాయుడు, సత్సంగ కమిటి సభ్యులు వై.నందకిషోర్‌గౌడ్, యుపి రాయుడు, చీనేపల్లె వెంకటరమణ, అరవ రమణయ్య, విశ్రాంత తహశిల్దారు పలుకూరి వెంకటరమణ, హిందూధర్మాచార్యులు గంగనపల్లె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ విజయ్ రామరాజు





**కడప, డిసెంబరు 4, ప్రభాతవార్త:**

ఈ నెల 6వ తేదీన జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. ఆదివారం కడప ఎయిర్ పోర్ట్, పెద్దదర్గా ప్రాంగణం, మాధవి కన్వెన్షన్ ప్రాంతాలతో పాటు.. ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్ళే మార్గాలను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ అన్బు రాజన్, జేసీ సాయికాంత్ వర్మ, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి పరిశీలించారు. అందులో భాగంగా.. ముందుగా కడప ఎయిర్ పోర్ట్ నుండి ప్రారంభం అయిన ఏ.ఎస్.ఎల్. కాన్వాయ్ కడప-అనంతపురం రోడ్డు మార్గం ద్వారా.. కడప నగరంలోని అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) ప్రాంగణం చేరుకుంది. ఈ సందర్భంగా పెద్దదర్గా ప్రాంగణంలోని ముషాయిరా హాలు, దర్గా తదితర ముఖ్యమంత్రి కలియతిరిగే ప్రదేశాలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు.. ను జిల్లా కలెక్టర్ పరిశీలించి.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలలో ప్రోటోకాల్ ఏర్పాట్లు, బందోబస్తు కార్యక్రమాల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు పెద్ద దర్గా వద్ద మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 6వ తేదీన ముఖ్యమంత్రి కడప నగరం పర్యటనలో భాగంగా పెద్ద దర్గాను సందర్శిస్తారని.. పెద్ద దర్గా అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన ఆరు ఎకరాల భూమిని అందించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు ధర్మ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, దర్గా కమిటీ సభ్యులు, పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణ తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**వాల్మీకిపురం, డిసెంబరు 4 ప్రభాతవార్తః**

రాయలసీమ గర్జనకు మాసంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైకాపా సీనియర్ నాయకులు చింతల ఆనందరెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. రాయలసీమ జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబరు 5న కర్నూల్ ఎస్‌టీబీసీ మైదానంలో న్యాయ రాజధానిని కర్నూలు చేయాలని కోరుతూ నిర్వహించే గర్జన భారీ ర్యాలీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈకార్యక్రమానికి వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వికేంద్రీకరణతోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని ఈనినాదంతోనే వైకాపా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివద్ధికి తమ ప్రాధాన్యత అన్నారు. అభివద్ధి వికేంద్రీకరణతోసే సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచి కేశవరెడ్డి, నాయకులు మదనారెడ్డి, కుమార్ రెడ్డి, కష్ణ మోహన్, మురళి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఫోటోరైటప్ః

## కలెక్టర్ ఉత్తర్వులను ఖాతరు చేయని అక్రమార్కులు

### టంగుటూరు రోడ్డులో రెవెన్యూ బోర్డును తొలగించిన వైనం



టంగుటూరు రోడ్డులో హెచ్చరికబోర్డు లేకుండా చేసిన దృశ్యం

**రాజంపేట అర్బన్, డిసెంబరు 4 ప్రభాతవార్త**

భూ అక్రమార్కులు జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. రెవెన్యూ హెచ్చరికలకు జంకడం లేదు. నందలూరు మండలం టంగుటూరు రోడ్డులో ఓ నేత ఆగడాలు పతాక స్థాయికి చేరాయి. టంగుటూరు రోడ్డులోని సర్వేనంబరు 885/ఇలో 90 సెంట్ల ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలు చేయడమేగాకుండా ప్లాట్లు వేసి ఓ నేత అమ్మారు. అమాయకులు వాటిని కొని ఇళ్ల నిర్మాణం పనులు చేపట్టారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అమ్ముకోవడంపై 'వార్త' దినపత్రికలో కథనం వెలువడడంతో నందలూరు తహశిల్దారును హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని కలెక్టర్ గిరీషా ఆదేశించారు. ఈ మేరకు నందలూరు తహశిల్దారు ఉదయ్‌కుమార్‌రాజు ఆక్రమించిన భూమిలో ఎవరూ ప్రవేశించరాదు అంటూ హెచ్చరిస్తూ బోర్డును ఏర్పాటు చేశారు. అయితే ఈ బోర్డును ఆక్రమణదారులు శుక్రవారం రాత్రి తొలగించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఇప్పటికైనా అక్రమార్కులపై కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టకపోతే ఉన్న కోటి రూపాయలు విలువైన 95 సెంట్ల భూమి కూడ అక్రమార్కులపాలయ్యే అవకాశం ఉంది.

# ఎత్తి పోతల పథకంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవు

### నీరు తగ్గగానే చెరువును నింపుతాము : మంత్రి ఆంబటి రాంబాబు





కోదండరామలయంలో మంత్రి రాంబాబు, ఒంటిమిట్ట చెరువును పరిశీలిస్తున్నమం త్రి రాంబాబు

**ఒంటిమిట్టడిసెంబర్4ప్రబాతవార్త:**

ఒంటిమిట్టలోని కోదండరామ ఎత్తిపోతల పథకంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవనిరాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి ఆంబటి రా ంబాబు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మండలంలోని కుడుమలూరు లో వున్న కోదండరామ ఎత్తి పోతల పథకం ను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూబ్యాక్ వాటర్ ద్వారా ఒంటిమిట్ట చెరువుకు సాగునీరు ఈ పథకం ద్వారా ఆందిస్తున్నరు.ఈ చెరువు కెపాసిటి.3టిఎంసిలు.గత రెండు సంవత్సరాలుగా ఈ పథకాన్ని ఉపయెగించడంలేదు. కారణంగత రెండు సంవత్సరాలుగా వర్షంతోనే చెరువు నిండుతుంది.దీంతో ఈ పథకాన్ని ఉపయెగించ లేదు.ఆంతేగాని మరో కారణం లేదు.ఇప్పుడు కూడా పథకాన్ని రన్ చేశారు.పథకం గురించి రైతులుకు ఎలాంటి ఆపోహలు ఆవసరం లేదన్నారు..3టిఎంసికంటే నీరు తగ్గితే ఈస్కీమ్‌ద్వారా చెరువును నింపడానికి సిద్ధంగా వున్నాము.ప్రస్తుతం చెరువులో నీరు తగ్గుతుంది, ఇంకా తగ్గితే ఈ స్కీమ్‌ద్వారా నింపుతామన్నారు. పవన్‌కల్యాణ్ పదే పదే మీ వైఫల్యాలే మా విజయానికి కారణం ఆవుతాయన్ని ఆంటున్నారు, దీని పై మీరేమంటారు ఆన్నిమంత్రిని విలేకరులు ఆడుగగా ఆయనే ఆన్నారుగా తాను ఫెయిలూర్ పోలిటిషయన్ యని, గెలిస్తేనే సక్సస్ పోలిటీషియన్ ఆనుకోకుడదు.రాజకీయాల్లో తన పాత్ర పోషించించినప్పుడే పోలిటీషియన్ ఆవుతాడు. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో తన పాత్ర తాను పోషించ లేకపోతున్నడు. ఆయనను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకోని గోదావరి ఈదినట్లే ఆవుతుంది. ఆయన నిన్న, నేడు, రేపు ఫెయిలూర్ పోలిటీషియనే ఆందులో సందేహం లేదు. ఆంతకు ముందుగా ఆయన స్దానిక కోదండరామలయాన్ని సందర్శించారు. ఈసందర్బంగా ఆలయ ఆర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌కుమార్‌లు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ మర్యాదలు చేశారు. ఆనంతరం ఆయన స్వామి వారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత తీర్ధ ప్రాసాదాలు స్వీకరించారు. ఆలయ చరిత్ర గురించి ఆర్చకులు వీణరాఘవాచార్యులు మంత్రికి తెలియజేశారు. కోదండరాయాలయం ఎంతో ఆద్భుతంగా వుందనిమంత్రి కోనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర డైరక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, జలవనరుల శాఖ ఆదికారులు. తహసిల్దార్ శ్రీనివాసులరెడ్డి, సిఐ పురుషోత్తం రాజు, టిటిడి ఆధికారులు పాల్గోన్నారు.

# రాష్ట్రానికి ఇదేమి ఖర్మ

### -ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ విధానాలు వివరిస్తున్న టీడిపి
### -ఉత్సాహంగా పాల్గొన్న తేదేపా శ్రేణులు



**రాయచోటి.డిసెంబర్ 04 ప్రభాతవార్త**

రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అనే కార్యక్రమం రాయచోటి పట్టణంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి ఆదివారం పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులతో 6వ వార్డులో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఇంతవరకు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలపై నిర్వహిస్తూ వచ్చిన బాదేడే బాదుడుకు అదనంగా ఇప్పుడు ఈ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తుల ధరలు, గ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి జగన్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి, విద్యుత్ చార్జీలు పెంచడం ఇంటి పన్నులు కూడా భారీగా పెంచడంతో పేద మద్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువతకు గత మూడన్నారేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఉద్యోగమైనా ఇవ్వలేదని ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదని ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితులున్నాయని దీంతో యువతకు ఉద్యోగాలు లేకపోగా అనేక మందికి ఉన్న ఉద్యోగాలు కూడా పోయాయని రమేష్‌కుమార్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం వస్తుందని ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే దానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం నాయకులు భూ కబ్జాలకు పాల్పడడం బెదిరించడం అవసరమైతే పోలీస్ కేసులు పెట్టించడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం వీరు చేస్తున్న అభివృద్ది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కురబలకోటలో పల్లెరోడ్ల అభివృద్ధికి రూ.51కోట్లు

**కురబలకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

కురబలకోటలోని మారుమూల పల్లెల అభివృద్ధికి రూ.51కోట్లు తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మంజూరు చేయించారని మండల ఇంజనీరు మదన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ గ్రాంట్లు కింద రూ.10కోట్లు మంజూరు చేశారని, ఇందులో 100రోడ్లు పనులు పూర్తికాగా, మిగతా రోడ్లు పనులు వివిద దశల్లో జరుగుతున్నాయన్నారు. బిటిరోడ్లుకు రూ.41కోట్లు మంజూరు కాగా ఇందులో 20రోడ్లు పనులు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. 13రోడ్లపనులు జరుగుతున్నాయన్నారు. గ్రామ సచివాలయాల భవనాలు, ఆర్‌బికె సెంటర్లు, వెల్‌నెస్ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీల నూతన భవనాలకు రూ.41 కోట్లు మంజూరు కాగా ఇందులో 22 భవనాలు పూర్తికాగా ప్రారంభించినట్లు తెలిపారు. మిగత పనులు చురుకుగా జరుగుతున్నాయన్నారు.

## కార్మికులు భద్రతగా పని చేయాలి

### దాల్మియా సిమెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముఖేశ్ సిన్హా





**కడప, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

గనులలో కార్మికులు భద్రతతో పనిచేయాలని 37వ గనుల భద్రత వారోత్సవాలలో దాల్మియా సిమెంట్ ముఖేష్ సిన్హా పేర్కొన్నారు ఆదివారం కడప నగర శివారులో మేడా కన్వెన్షన్ హాల్లో 37వ గనుల భద్రత వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సమావేశం సమావేశం దాల్మియా సిమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ప్రభాత్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ మలైతీ ఖదార్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ (తెలంగాణ) సుప్రియో చక్రబూర్తి హాజరై మాట్లాడుతూ గనులలో ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు జాగ్రత్తతో పనిచేయాలని తెలిపారు. కార్మికులు హెల్మెట్లు బూట్లు దుస్తులు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు అన్ని సిమెంట్ రంగాలలో పనిచేసే కార్మికులకు భద్రత కల్పించడానికి అవగాహన కార్యక్రమం ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు 44 మైన్స్ కంపెనీల కలసి దాల్మియా సిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకర మైందన్నారు. ఇటువంటి మంచి (మిగతా IIవ పేజీలో)

## 3 రాజధానుల వికేంద్రీకరణ కొరకు జైకొడదాం

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొరముట్ల, జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం

**రైల్వేకోడూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త**

మూడు రాజధానుల వికేంద్రీకరణకు రాష్ట్ర ప్రజలు జై కొట్టాలని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1957 అధికార ఒప్పందం 80 శాతం పెద్దల ఒప్పదంతో ఈ వికేంద్రీకరణ చేపట్టారని, అన్ని సదుపాయాలు అమరావతికి లేనందున తెలుగుదేశంపార్టీ నాయకులు పూర్తి స్థాయిలో ఒక పథకం ప్రకారమే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆయన ప్రయత్నాలను తెలుగుదేశంపార్టీ, కొన్ని తోక పార్టీలు కక్ష్య కట్టుకొని ఏదోక రూపంలో ఇబ్బందులను గురి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో వైజాగ్, కర్నూలు, విజయవాడ ప్రాంతాలు అన్నిరంగాలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళికను సిద్ధం చేశారని, రాష్ట్ర ప్రజలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ ద్వారా 3 రాజధానుల ఒప్పందం విజయంతం చేయాలని అందుకే చలో కర్నూలును సోమవారం గడప తలపెట్టామని దానిని విజయవంతంగా చేయాలని ఆయన ప్రత్యేకంగా చర్చించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక్క దురుద్దేశ్యంతో రియల్‌ఎస్టేట్ రంగం వారికి అమరావతిని కూడబెట్టి అధిక దనార్జన ఉద్ధేశ్యంతో అమరావతిని ఇక్కడ స్థాపించారని, అమరావతికి అనుకూలంగా ఏమి లేవని, కొంతమంది ఆయన అంతరంగిక ఆర్థికంగా ఎదుగుదలకు రియల్ ఎస్టేట్‌వారికి రాజధానిని అక్కడి భూములను అప్పజెప్పారని అన్నారు. తోక పార్టీలకు కూడ ఇందులో సంబంధాలు ఎక్కువగా ఉన్నాయని, రాష్ట్ర ప్రజలు అమరావతి రాజధానిగా ఎప్పుడూ ఒప్పుకోలేదని ఇవన్నీ తెలియకని ప్రధానమంత్రికి చౌకబారు చెప్పుడు మాటలు చెప్పి ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. ముఖ్యంగా 3 రాజధానుల వికేంద్రీకరణకు 5 కోట్ల ప్రజల ఆశాభావాలు త్వరలోనే తీరనున్నాయని, అందుకు ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిపి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, కృష్ణారెడ్డి, వివి కండ్రిక సర్పంచ్ శ్రీరామ్‌వినోద్, వినోద్‌కన్నా, వైఎస్ కరిముల్లా, కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజు, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలించిన తహాశిల్దారు



**నందలూరు, డిసెంబరు 4 ప్రభాతవార్త**

నందలూరు మండలంలో ఉన్న 36 పోలింగ్ కేంద్రాలను 3, 4 తేదీల్లో ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించడం జరిగిందని మండల తహాశిల్దారు ఉదయ్‌శంకర్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 3, 4 తేదీల్లో మండలంలో ఉన్న అని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు చేసేందుకు బూత్‌లెవల్ అధికారులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2021 సంవత్సరానికి 18 సంవత్సరాలు నిండినవారు ఓటు నమోదు చేసుకొనేందుకు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, అలాగే పదో తరగతి మార్కులిస్టు, నిరక్షరాస్యులు అయితే ఆధార్‌కార్డును జత చేసి సచివాలయం నందు కాని, విఆర్ఒలకు అందజేయాలని ఆయన తెలియజేశారు. అలాగే మార్పులు చేర్పులు చేసుకోవాలనుకొనేవారు ఫారం-8లో వారి వివరాలను రాసి ఇస్తే సరిపోతుందని, ఓటరు జాబితాలో ఉండి చనిపోయినవారు ఎవరైనా ఉంటే వారి కుటుంబ సభ్యులు ఫారం-7ను మరణ ధ్రువీకరణ పత్రాన్ని జత చేసి పంపాలని వారు తెలియజేశారు. డిసెంబరు నెలాఖరు లోపుల మార్పులు చేర్పులు చేసి జనవరి 2023 నాటికి కొత్త ఓటర్ల జాబితాను విడుదల చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దారు మోహనకృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, విఆర్ఒ చంద్రశేఖర్‌రాజు, మండలంలోని బూత్ లెవల్ అధికారులు, వివఒలు తదితరులు పాల్గొన్నారు.

# తమలపాకు పంట సిరుల పంట



ఏపుగా పెరిగిన తమలపాకుతోట

**రామసముద్రం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :**

హిందూ ఆచార వ్యవహారాలు సాంప్రదాయాలు ఎన్నో ఉన్నా తరతరాలుగా తరగనిది తాంబూలం, పెళ్ళిళ్లు, పేరంట్ల ముచ్చట్లు, శుభకార్యాలు జరగాలంటే తాంబూలం ప్రాముఖ్యత ఎంతగానో ఉంది. ఇంతగా ఆదరణ పొందిన తాంబూలంలో తమలపాకు ముఖ్యమైనది. తమలపాకు పంట సాగుకు నీరు నిలవని ఇసుక బంద్రు మట్టినేలలు ఉండాలని రైతులు అంటునా న్నరు. మొక్కలు నాటడానికి ముందుగా గుంతలు తీసి ఈ గుంతలు సేంద్రీయ ఎరువు, ఇసుక, ఒండ్రు మట్టి మిశ్రమాన్ని గుంతలలో నింపాలి. మొక్కలు పెరిగి అల్లుకోవడానికి అనువుగా పొదువు పెరిగే మొక్కలను ఆకు మొక్కల పక్కన నాటుకోవాలని రైతులు అంటున్నారు. మండలంలోని పైగడ్డ, బునసాని కురప్పల్లె, కురిజల, గుట్టపల్లె గ్రామాల్లో సుమారు 5ఎకరాలలో ఈ పంటను సాగు చేస్తున్నారు. ఒక్కసారి నాటిన మొక్కలకు ప్రతి ఏటా మంచి పోషకాలు అందిస్తూ సుమారు వందేళ్ళ వరకు దిగుబడి అందిస్తుందని రైతులు చెబుతున్నారు. ఎకరా ఆకుతోట సాగుకు సుమారుగా రూ.50వేలు ఖర్చు అవుతుందని ఆకు దిగుబడిని బట్టి ఎకరాకు ఒక కోతకు ఐదువందల కట్టల నుంచి ఆరు వందల కట్టల వరకు వస్తాయన్నారు. సుమారు ఎనిమిది నుండి పది రోజులకు ఒక కోత వస్తుంది. ప్రస్తుతం ఒక కట్ట ఆకులు వంద రుపాయలు అమ్ముతోందన్నారు. ఫిబ్రవరి నుంచి మే వరకు వేసవికాలంలో ఆకు దిగుబడి తగ్గి రేట్లు పెరిగి ఒక్క కట్ట ఆకులు వందనుంచి నుండి నూటయాభై వరకు అమ్ముతుంటారని రైతులు తెలిపారు. ధరలు నిలకడగాలేని కూరగాయలు, పువ్వుదినెసలు, ఇతర పంటల కంటే ఆకుతోట సాగు ఆధాయాన్ని ఇస్తున్నాయని రైతులు ఈ పంటపై మక్కువ చూపుతున్నారు. ఆకులు అమ్ముకోవడానికి చుట్టు పక్కల గ్రామాలలో జరిగే వారపు సంతలు అనువుగా ఉండడంతో రవాణా ఖర్చులు తగ్గి ఆదాయం పెరగడం ఆకు తోట సాగుకు మరొక కారణం అని రైతులు అంటున్నారు. అంతేకాక ఆకుతోటలకు ఏ విధమైన మందులుగాని, రసాయన ఎరువులు గాని పడకపోవడంతో ఖర్చులు తగ్గుతాయని రైతులు చెబుతున్నారు. ఆకులను పవిత్రంగా భావిస్తూ ఎవరుగాని పాదరక్షలు వేసుకొని ఆకుతోటలోకి వెళ్ళడానికి ఇష్టపడరు. ఏది ఏమైనప్పటికి ఆకుతోటలు లాభదాయకంగా ఉండడంతో తమలపాకు తోటలు సిరులు పంటగా భావిస్తున్నారు.


మద్యం మత్తులో యువకుడు హల్‌చల్ IVలో

ఘనంగా నావికాదళ దినోత్సవ వేడుకలు IVలో

అంతర్జాతీయ కరాటే పోటీలకు బద్వేలు విద్యార్థులు ఎంపిక IVలో

# నెల్లూరు సోమశిలకు పోతిరెడ్డిపాడు నుండి నీటిని తీసుకోవడం తగదు

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం కేసీ కెనాల్ అవసరాల కోసమని పోతిరెడ్డిపాడు నుండి వందల టిఎంసిలు నెల్లూరు జిల్లాలోని సోమశిల కండలేరులకు తరలిస్తూ ఉన్నారని, ఆ నీరు అంతా శ్రీశైలం డాం నుండి రాయలసీమకు కేటాయించిన నికర మిగులు జలాల ఖాతాల్లోకి వెళుతుందని, కానీ తెలంగాణ ప్రభుత్వం వెళ్లే నీరంతా రాయలసీమ ఖాతాలోకే వేస్తూ విమర్శిస్తూ ఉందని... పేరుకు రాయలసీమకు నీళ్లు గాని పోయేది నెల్లూరు సోమశిలకే అని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. శనివారం రోజున ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు కుదిరిన ఒప్పందంలో భాగంగా, పోతిరెడ్డిపాడు నుండి కేసీ కెనాల్ అవసరాల కోసం 34 టీఎంసీలు వాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చాయని, తెలంగాణ ప్రభుత్వం గతంలో, తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ నీటిని అధికంగా వాడుకుంటూ ఉండని ఆరోపించడం వెనుక ఈ నెల్లూరు సోమశిలకు పోయే నీళ్లు ఉన్నాయని,తక్షణం సోమశిలకు కేవలం పెన్నా నది ద్వారా మాత్రమే నీటి పంపకం ఉందని, పెన్నా నది నీటి మీద ఆధారపడే సోమశిలప్రాజెక్టు నిర్మితమైందనే విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుర్తించిందన్నారు.

# జీతాల చెల్లింపులో జాప్యం తగదు

## ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ఉపాధ్యాయుల జీతాల చెల్లింపులో జాప్యం తగదని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఇప్పటికే పీఆర్సి , డిఏల విషయంలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని, కనీసం జీతాలు కూడా సమయానికి ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నించారు. అన్ని శాఖల వారికి ఒకటో తేదీనే వేతనాలు జమ చేసి ఉపాధ్యాయులకు మాత్రం ఇవ్వకపోవడం వెనుక ఆంతర్యమేమిటో చెప్పాలన్నారు. నెలంతా పనిచేసి వేతనాల కోసం ఎదురుచూపులు చూడాల్సిన దీనస్థితి ఉపాధ్యాయులకు ఏర్పడిందని ఆవేదన చెందారు. సమయానికి వేతనాలు అందకపోవడం వలన బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐ చెల్లింపుల్లో ఆలస్యం వల్ల వడ్డీ పెరగడంతోపాటు వారి ఖాతాలకు సిబిల్ విలువ కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఇది భవిష్యత్తులో వారు తీసుకునే రుణాలపై ప్రభావం చూపుతుందన్నారు. సమాజంలో ఉన్నత స్థానం ఉన్న ఉపాధ్యాయులను వేతనాల విషయంలో సహృదయంతో అర్థం చేసుకొని బాధ్యతగా వారికి ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మధ్యాహ్న భోజనం కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి : ఏఐటియుసి

గాలివీడు.డిసెంబర్ 04 ప్రభాతవార్త




రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి అనుబంధ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చాంద్ బాష డిమాండ్ చేశారు. ఆదివారం గాలివీడు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని, పథకానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. అంతేగాక ఈఎస్ఐ, ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లకు ఇస్తున్న ఆరువేల వేతం ఏ మాత్రం సరిపోలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గాలివీడు మండల కార్యదర్శి భాస్కర్‌యాదవ్, ఏఐటీయుసి నాయకులు పుల్లయ్య, మిడ్డేమీల్స్ యూనియన్ నాయకురాలు సులోచన, క్రిష్ణవేణి, క్రిష్ణయ్య, వరలక్ష్మీ, బీవిజాన్, శశికళ, పీరమ్మ, హుస్సేన్ పీరా, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జయహో మహాసభ

పీలేరు,డిసెంబరు 4 ప్రభాతవార్తః

వెనుకబడిన కులాలే వెన్నుముక అనే నినాదంతో డిసెంబరు 7 వ తేదీన ఉదయం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం విజయవాడ నందు గౌరవ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మహాసభ విజయవంతం చేసేందుకు సోమవారం ఉదయం 10.30 గంటలకు పీలేరు పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించబడునన్నారు. ఈసమావేశానికి బీసీ సర్పంచిలు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, బీసీ సంఘ నాయకులు అందరూ హాజరుకావాలని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

వాల్మీకిపురం, డిసెంబరు 4 ప్రభాతవార్తః



పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి నుంచి పశుసంవర్ధకశాఖ ఆసుపత్రి వరకు సమస్యగా పరిగణించిన డ్రైనేజీ పనులకు మోక్షం లభించింది. ఎమ్మెల్యే సహకారంతో జడ్పీ నిధులు మంజూరు కావడంతో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారం భించామని ఉప సర్పంచి బిడ్డల కేశవరెడ్డి తెలిపారు. ఆదివారం పంచాయతీ ఈవో ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో డ్రైనేజీ నిర్మాణ పనులను జేసీబీ సహాయంతో ఆదివారం ప్రారంభించారు. రెండు మాసాల్లో ఈపనులను పూర్తిచేసి ఈడ్రైనేజీ అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వాసుపత్రి, పశుసంవర్ధకశాఖ ఆసుపత్రి వరకు ఉన్న ప్రజలకు ఈడ్రైనేజీ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని త్వరలోనే ఈ సమస్యకు తెరపడనుందని పంచాయతీ ఈఓ తెలిపారు. ఎన్నో రోజులుగా సమస్య ఉన్న ఈడ్రైనేజీ నిర్మాణపనులు ప్రారంభం కావడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.

# స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థి ప్రతిభ

వేంపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త :



వేంపల్లెలోని స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థి ఎం.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపారు. ఖోఖో ఆటల పోటీలలో ఇతను రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక పట్ల పీఈటీ పద్మజను అభినందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# మిత్రమండలి చారిటబుల్‌ట్రస్టు యూత్ అధ్యక్షుడిగా కొండేటి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాధారంగా మిత్రమండలి చారిటబుల్‌ట్రస్టు నియోజక వర్గ యూత్ అధ్యక్షుడిగా కొండేటి వెంకట రమణ ఎంపికైనట్లు తెలిపారు. ఇటీవల జనసేనపార్టీలో కీలకంగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్న సందర్భంలో ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు పన్నాక పూర్ణచంద్రరావు కొండేటి వెంకటరమణను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ తనకు ఇచ్చిన పదవిని నియోజకవర్గంలో అందరికి ఉపయోగపడే విధంగా నిరంతరం శ్రమించి తన పదవిని గురుతర బాధ్యతగా ఉంటూ తన పదవికాలం అందరికి అందుబాటులో ఉండి సేవలందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కార్మికులు భద్రతగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమాన్ని నిర్మించ డానికి సహాయ సహకారాలు అందించిన కేంద్ర ప్రభుత్వం, ఆంధ్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు, గవర్నర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం దాల్మియా సిమెంట్ మేనేజింగ్ హెడ్ సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్మి కులు భద్రతతో పని చేస్తూ తగిన జాగ్రత్తలు మెలకువలు పాటించాలని కోరారు ఈ వారోత్సవాలు ఎంతో ఘనంగా జరిపేందుకు దాల్మియా సిమెంట్ ఎంతో సహాయ సహకారాలు అందించి ఈ ముగింపు కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాల సభ సభ్యులను ఎంతో ఆగట్టుకుని అల్లరింప చేశాయి అలాగే దాల్మియా ఫ్యాక్టరీలో పని చేసిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది అని తెలిపారు.

# వికలాంగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి

రాయచోటి.డిసెంబర్ 04 ప్రభాతవార్త




వికలాంగుల డిమాండ్‌లను వెం టనే పరిష్కరించాలని విహెచ్‌పిఎస్ ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి డైట్ కాలేజి నందు ప్రపంచ వికలాం గుల దినోత్సవం జరపడం జరిగింది. అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రెడ్డెయ్య ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నం చిన్న సుబ్బయ్య యాదవ్ విశిష్ట అతిథిగా డాక్టర్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రై సైకిళ్ల వీల్ చైర్‌లు వివిధ పరికరాలు జగనన్న ఇంటి స్థలం వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పెన్షన్ పెంచాలనీ, స్కూటర్‌లు అందరికి ఇవ్వాలని, చేశారు. అన్న బస్సులలో కూడా 50 శాతం బస్ పాస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌బి సుబ్బారావ్, కడప జిల్లా అధ్యక్షుడు మాతయ్య, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు చిన్నగురప్ప, అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, టీచర్ చిన్నవెంకటేషు, రాయచోటి, గాలి వీడు, లక్కిరెడ్డిపల్లి, గుర్రంకొండ, అధ్యక్షులు అక్బర్‌బాష, వెంకటరమణ, చంద్రశేఖర్, ప్రసాద్, జనసేన నాయకులు శ్రీనివాసులు, రియాజ్, వికలాం గులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వపు విలువలతో సేవ చేయడమే మానవత ధ్యేయం

## ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



మానవత్వం విలువలతో మానవ శ్రేయస్సు లక్ష్యంగా మానవత స్వ చ్ఛంద సేవా సంస్థ సేవలందిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కొని యాడారు. ఆదివారం ఉదయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా వంకదారు కళావతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో మానవత్వం విలువలతో కష్టాలు బాధలు ఉన్నవారికి ఓదార్పు అందిస్తున్నారని పేర్కొన్నారు సమాజంలో మానవత్వం విలువలు పెంపొందించి ధర్మం వైపు ప్రజలను చైతన్యవంతులను చేయడం అభినందనీయమన్నారు విద్యార్థులకు నైతిక విలువలు పై అవగాహన కల్పిస్తూ కెరీర్ గైడెన్స్ అందించడం శుభ పరిణామం అన్నారు. అలాగే మానవతా సంస్థ ఎన్నో సేవలు అందిస్తోందన్నారు కాలు లేని వాళ్లకు కృత్రిమ కాళ్లు అమర్చే ఏర్పాట్లు చేయడం సంతోషకరమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మానవత్వంలోనే దైవత్వం ఉందన్నారు మాన వసేవయే మాధవ సేవ అని తెలిపారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో విస్తరించిందన్నారు అందులో భాగంగా ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షులు సమితి శ్రీనివాస్ లు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిం దని కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి ఆర్యవైశ్య సభ అధ్యక్షులు రామమోహన్రావు ప్రొద్దుటూరు చిన్మయ మిషన్ రచన చైతన్య మాతాజీ డాక్టర్ హరీష్ చిట్టెం రమేష్ సందు శివ నారాయణ వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, పెద్ద ఎత్తున సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# వాహనాల వేలం పాట

పీలేరు, డిసెంబరు 4ప్రభాతవార్తః

స్థానిక ఎస్ఈబీ పరిధిలో వివిధ కేసులకు సంబంధించి పట్టుబడిన వివిధ రకాల వాహనాలకు సోమవారం వేల పాట నిర్వహించడం జరుగుతుందని ఎస్సై గురుప్రసాద్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు పీలేరు ఎస్ఈబీ స్టేషన్ నందు సంప్రదించాలన్నారు.

# పిటిఎం మండలంలో జగనన్న ఇళ్లకు గృహప్రవేశం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



అధికార వైసిపి రాష్ట్ర ప్రభుత్వం పే దల అర్హులైన వారికి జగనన్న గృహకల్పన పథకాన్ని శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో పిటిఎం మండలానికి చెందిన బూర్ల పల్లి గ్రామపంచాయతీలో స్థానికంగా జగనన్న ఇల్లును తోట్లి మంజుల భర్త నరసింహారెడ్డిలకు జగనన్న ఇల్లు మంజూరు అయిం ది. అయితే పిటిఎం మండలంలో జరుగుతున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఆదివారం రోజున గృహం ప్రారంభోత్సవం చేసి తమ నివాసం రెడీ అయిందని తమకు జగనన్న ఇల్లును మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే పెద్ది రెడ్డి ద్వారకనాథ్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక సర్పంచ్ బుచ్చి గారి సుబ్బిరెడ్డి మాట్లాడుతూ మండలంలోని మొట్టమొదటిసారిగా బూర్లపల్లి గ్రామంలో జగనన్న ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నివాసంలో ఉండడా నికి గృహ ప్రవేశం చేసినందుకు స్థానిక వైసీపీ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారని దీంతో పాటు గ్రామంలో జగనన్న లేఔట్ లో ఇంటి పనుల నిర్మాణాలు వేగవంతం చేస్తున్నారని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వార కనాథ్ రెడ్డి సహాయ సహకారాలు మండల ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.

# భక్తిశ్రద్ధలతో దివ్యసత్ప్రసాద ఆరాధన

## దివ్వబలి పూజా కార్యక్రమం

ముద్దనూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



ముద్దనూరు ఆర్సిఎం చర్చిలో అత్యంత భక్తి శ్రద్ధలతో దివ్య సత్ప్రసాద ఆరాధన కార్యక్రమం ఆదివారం జరిగింది.ఇక్కడి ఆర్సీఎం చర్చి ఫాదర్ మర్రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.గత మూడు నెలలుగా ప్రతి ఆదివారము జరిగే దివ్యబలి పూజ కార్యక్రమానికి ముందు గంటపాటు దివ్య సత్ప్రసాద ఆరాధన కార్యక్రమం జరుగుతోంది.భక్తితో పాటలు పాడుతూ దేవుని ఘనంగా స్తుతించి ఆరాధించే కార్యక్రమం జరుగుతోంది. పరమ పరిశుద్ధుడైన యేసు క్రీస్తు ప్రభువు దీవెనల కోసం ఇక్కడ ఆర్.సి.యం చర్చి ఫాదర్ మర్రెడ్డితో పాటు, ఇక్కడి విశ్వాసులు దేవుని స్తుతిస్తూ ఆరాధిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇక్కడ దివ్యబలి పూజా కార్యక్రమం జరిగింది.ఫాదర్ మర్రెడ్డి తోపాటు ఫాదర్ పాల్ ఇక్కడ దివ్యబలి పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. ముద్దనూరు సిస్టర్లు, మంగపట్నం సిస్టర్లతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆర్సీఎం చర్చి విశ్వాసులు ఆరాధన కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొనడం జరిగింది.

# జయహో బీసీ సభ కాదు...నయవంచన సభగా నామకరణం చేయాలి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 4, ప్రభాతవార్త:




వైసీపీ విజయవాడలో డిసెబరు 8న జయహో బీసీ సభను బీసీ నయ వంచన సభగా నామకరణం చేయాలని వికాస్ హరికృష్ణ సూచించారు. కడప జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ రాం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 600కు ఎపైగా 650 ఎపైగా బీసీలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడ్డారన్నారు. 2500 మంది మీద తప్పుడు కేసులు బనాయించారన్నారు. బీసీ కార్పొరేషన్‌కు నిధులు కూడా విడుదల చేయడం లేద న్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు ఉన్నత విద్య అభ్యసించేందుకు ఇచ్చే ఫీజు రీఎంబర్స్‌మెంట్ విదేశీ విద్య పథకాన్ని నిలిపి వేయడం జరిగిందన్నారు. బీసీలకు అన్ని విధాలుగా నయవంచన చేసి బీసీల సంక్షేమాన్ని గాలికి వదిలేసి జయహో బీసీ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి నబీ కోట శ్రీనివాసులు యాదవ్, సాదికార కమిటీ జిల్లా అధ్యక్షుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# ప్రతి నెల 1వ తేదీ వేతనాలు ఇవ్వాలి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 4, ప్రభాతవార్త:



కడప నగరంలోని విద్యుత్తు భవన్ వద్ద జిల్లాలోని విద్యుత్తు యూనియన్లు అసోసియేషన్ల నాయకులు విద్యుత్తు భవన్ వద్ద కలిసి మాట్లాడారు. సమావేశంలో ప్రతి నెలా 1వ తేదీ యాజమాన్యం వేతనాలు చెల్లించనందున ఉద్యోగులు అభద్రతాభావంతో పని చేస్తున్నారని విద్యుత్తు సంస్థ ప్రభుత్వంలో ఎమెర్జెన్సీ సేవా విభాగం అయినప్పటికీ యాజ మాన్యం కానీ ప్రభుత్వం కానీ విద్యుత్తు సంస్థల పట్ల విద్యుత్తు ఉద్యో గుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విద్యుత్తు ఉద్యోగుల జేఏసీ అభిప్రాయ పడింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి మాట్లా డుతూ ప్రతి నెల వేతనాలు 1వ తేదీ చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న కరవ భత్యం, పీఆర్సీ, ఈపీఎఫ్ టు జీపీఎఫ్ ఇతర సమస్యలు పరిష్కరిం చాలని వారు కోరారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా ఛైర్మన్ 1104 ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షులు బార్నబాస్, తెలుగునాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పీసీ కృష్ణ య్య, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కం ప్రెసిడెంట్ శివశంకర్, నాయకులు పాల్గొన్నారు.

# శ్రీధర్మశ్శాస్త అయ్యప్పస్వామి గ్రామోత్సవం, అంబలం పూజ

జమ్మలమడుగు, డిసెంబరు 4, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణంలో నాగలకట్టవీధిలోని శ్రీజ్ఞానలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారికి స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సర మార్గశిర మాస శుద్ధ త్రయోదశి 5వ తేదీ సోమవారం గ్రామోత్సవం అనంతరం అయ్యప్పస్వామి వారికి అంబలం పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ఛైర్మన్ పోరెడ్డి మహేశ్వరరెడ్డి తెలిపారు. గ్రామోత్సవంలో పాల్గొను బాలబాలికలు, స్త్రీలు అందరూ 3.30 గంటలకు దేవస్థానం దగ్గర నుంచి దీపోత్సవంలో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ వారఉ కోరారు. 7న ఉదయం 8.30 గంటలకు లక్ష విభూది అర్చన కార్యక్రమం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆలయ ఛైర్మన్ తెలిపారు.

# సెల్ఫీ వీడియో కేసులో నలుగురు అరెస్ట్

దువ్వూరు, డిసెంబరు 4, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరులో అశోక్‌నగర్‌వీధికి చెందిన ఎస్.మహ్మద్ పీరా (35) అనే వ్యక్తి సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో నలుగురు నిందితులను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ఆర్థిక లావాదేవీలతో తనను ఆత్మ హత్యకు ప్రేరేపించారని ఈ నలుగురు కారణం అయ్యారని ఆత్మహత్య చేసు కున్న మహ్మద్ పీరా తన సెల్ఫీ వీడియో తెలిపారు. అందుకు అనుగుణంగా వీడియోలో పేర్కొన్న సుబ్బిరెడ్డి, గాయత్రీదేవి, రామసుబ్బమ్మ, షేక్ మహ్మద్ షఫీలను అరెస్టు చేసి మైదుకూరు కోర్టుకు హాజరుపరచగా నలుగురిని రిమాం డ్‌కు పంపారు. ఈ కేసులో ఇంకా దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# డెంగ్యూ సోకిన చిన్నారికి ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:

కడప పట్టణానికి చెందిన ఫరీద్ భాష, నూర్జహాన్ అనే దంపతుల పుత్రిక అయిన ఫైజల్ అనే 11 నెలల చిన్నారికి డెంగ్యూ సోకి రక్త కణాలు తగ్గడంతో కర్నూల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి ప్రొద్దుటూరు బ్లడ్ డొనేషన్ వారిని ఆర్థిక సాయం కొరకు సంప్రదించగా, వారు పదమూడు వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మున్నాషేక్, ఉపాధ్యక్షుడు వీర వర్ధన్ ఆచారి, సహాయ కార్యదర్శి గంగారపు యతిస్,డేవిడ్, సానే బాబు, సురేష్ పాల్గొన్నారు.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన మేయర్ సురేష్

కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:



కడప నగరంలోని బాలాజీనగర్‌లో ఎస్‌బీఎంఎస్ ట్రాన్స్‌పోర్టు, షోరూం యజమాని వీరబల్లె నాగబసిరెడ్డి, వీరబల్లె శోభారాణిల నూతన గృహ ప్రవేశానికి కడప మేయర్ కె.సురేష్‌బాబు హాజరయ్యారు. కార్యనిర్వాహకులు కవితారెడ్డి, సునీల్‌రెడ్డిలు ఆహ్వానించారు. గృహ పూజలు, శ్రీసత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు నాగేంద్రారెడ్డి, యువ నాయకులు సునీల్‌రెడ్డి పాల్గొన్నారు.

# 14 నుంచి బడేమకాన్ ఉరుసు ఉత్సవాలు

మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

స్థానిక బెంగుళూరు బస్టాండు వద్ద వెలసిన హజరత్ సైదానిఫా(బడేమకాన్) ఉరుసు ఉత్సవాలు ఈనెల 14న సందల్, 15న ఉరుసు ముషాయిరా, 16న తవాలీల్‌ఫాతేహా, ఖవ్వాలి జరుగుతుందన్నారు. ముషాయిరా కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా హాజరుకానున్నట్లు తెలిపారు. హిందు, ముస్లిం సోదరులు ఉరుసు ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకోవాలన్నారు.

# పాటకు ప్రాణం ఘంటసాల గానం

## - ప్రముఖ సాహితీ వేత్త డా॥ హనుమంతరావు

బద్వేలు, డిసెంబరు 04 ప్రభాతవార్త :



పాటను ఘంటసాల వెంకటేశ్వరరావు గానం చేసి ప్రాణం పోసి సజీవనం చేశారని ప్రముఖ సాహితీవేత్త డా॥ గానుగపెంట హనుమంతరావు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో ఆదివారం ఘంటసాల జయంతి సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఘంటసాల గానం చేసిన వేలాది పాటలలో ఏ పాట బాగలేదో చెప్పలేమన్నారు. ఘంటసాల శారీరకంగా మరణించినా తెలుగు పాటలు ఉన్నంత కాలం అందరి హృదయాలలో ఆయన జీవించి ఉంటారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. కార్య క్రమంలో సుధీర్, ప్రభాకర్, సుధాకర్, రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఉదయం ప్రొద్దుటూరు మండలం చౌటపల్లి గ్రామంలో సర్పంచ్ మార్తల లక్ష్మీ సునీత వైసిపి నాయకులు మార్తల లక్ష్మిరెడ్డి ఎం.చంద్రబాబురెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు స్థానిక వైసీపీ నాయకులు ఎం చిన్న ఓబులరెడ్డి ఎం ఓబులరెడ్డి అవినాష్ రెడ్డి హరిబాబు రెడ్డి నాగార్జున రెడ్డి రమేష్ రెడ్డి సుబ్బారెడ్డి మేకల రమణ మేకల మాధవ్ మేకల మోషే పందిటి ఆరం పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధికై పోరాటం చేద్దాం

ప్రొద్దుటూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త



ఎన్నో ఏళ్లుగా వెనుకపాటుకు గురవుతున్న మన రాయలసీమ ప్రాంత అభివృద్ధికై రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలంతా సంఘటిత పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అందులో భాగంగా కర్నూలులో జరిగే రాయలసీమ గర్జనకు తరలిరావాలని ఎమ్మెల్యే రాచమల్లి శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమ బిడ్డగా రాయలసీమ వెనుకబాటుతనంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమవాసల మైన మేము ఎప్పటికీ ఇలాగే ఉండాల్సిందేనా అని ప్రశ్నించారు. నిధులు నీళ్లు నియామకాల పై పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు ఆంధ్రప్రదేశ్లు రాయలసీమ వాసులు పాలించిన ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు పేదరికం కష్టాలు కన్నీళ్లు జీవిత పోరాటమే రాయల సీమ వాసుల తత్వమన్నారు వర్షాలు లేక కరువు కాటకాలతో రైతన్నలు విలవిలలాడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ఏ పాలకులు పట్టించుకో లేదన్నారు. రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించే సమయం వచ్చిందన్నారు. ఈనెల కర్నూలులో ఐదున జరిగే రాయలసీమ గర్జన సభలో మేధావులంతా లోతైన అధ్య యనం చేయాల్సి ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని కరువు కాటకాలకు కన్నీళ్ళకు దూరం చేసి అభివృద్ధి జరిగే వరకు పోరాటం చేయాలన్నారు రాయలసీమ బిడ్డగా రాయలసీమ ప్రాంత అభివృద్ధికై సంఘటిత పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పిట్ట బాలాజీ, పాలగిరి ఖాజా, జిలాని పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి గ్రామోత్సవం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 4, ప్రభాతవార్త:

కడప నగరం మృత్యుంజయకుంట శివాలయంలో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. మణికంఠ సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, గురుస్వామి కేటీ వర్మ ఆధ్వర్యంలో 26వ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం జరిగింది. ఉదయం నుంచి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అయ్యప్ప భక్తులు నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు హరికృష్ణ, రాజగోపాల్, చంద్రరాజు, 99వ షోరూం నిర్వాహకులు సాయిరాజు, తమ్మిశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు.

# వ్యక్తికి సాయినాథ్ శర్మ ఆర్థిక సాయం

కమలాపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త:



కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామంలో అనారోగ్య కారణంగా తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సుంకర మహబూబ్ బాషా ను తెలుగునాడు రాష్ట్ర అధ్యక్షుడు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ ఆదివారం మధ్యాహ్నం బాధితుడి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. భగవంతుని దయతో త్వరగా కోలుకోవాలని కోరారు. ఆయన వెంట గ్రామ నాయకులు హరిత సుధాకర్, నాగరాజ ఆచారి, నరేంద్ర, సుంకర హనీఫ్ హాసన్, షుకూర్, పెండ్లిమర్రి మండల నాయకులు ఎల్‌వీ రామమునిరెడ్డి, బీసీ ఓబుల రెడ్డి, అంకిరెడ్డి, నామాల నాగరాజు పాల్గొన్నారు.

# సొంత ఖర్చుతో రోడ్డుకు మరమ్మతు

కమలాపురం, డిసెంబరు 4, ప్రభాతవార్త:



కమలాపురం మండలం చిన్నచెప్పలి నుంచి వి.ఎన్.పల్లెకు వెళ్లే దారి అధ్వానంగా మారడం, అధికారులు పట్టించుకోకపోవడం అధికార పార్టీ నాయకులు చూసీ చూడనట్లు పోవడంతో తన సొంత నిధులతో దారిని మరమ్మతు చేస్తున్న తెదేపా నాయకుడు నేటపల్లె జనార్దన్‌రెడ్డి ఆయన మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి ముఖ్య అనుచరుడు విద్యార్థులు, మహిళా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను చూసి చలించి తన సొంత నిధులతో మరమ్మతులు చేయించడంతో స్థానికులు ప్రశంసిస్తున్నారు.

# విశిష్టతకు మారుపేరు పెద్దదర్గా

కడప వైద్యవిభాగం, డిసెంబరు 4, ప్రభాతవార్త:



కడప నగరంలో అమీన్‌పీర్ పెద్ద దర్గా అన్ని వర్గాల ప్రజల విశ్వాసాలకు పవిత్రతకు ఆదర్శంగా నిలిచిందని తెదేపా కడప జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు తెలిపారు. కడపలోని తెదేపా బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెల దస్తగిరి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో బాలదాసు మాట్లాడుతూ భారత దేశంలో పుణ్యక్షేత్రంగా వెలసిల్లుతూ దేశం నలుమూలల నుంచి నిత్యం భక్తి, శ్రద్ధలతో ప్రజలు పూజలు నిర్వహిస్తూ దర్గా విశిష్టతకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాలు కడపలో జరగడం ప్రజల ఐక్యతకు విశ్వాసాలకు ప్రతిభింబమని 7వ తేదీ నుంచి జరుగు ఉరుసు వేడుకలు జయప్రదం కావాలని దర్గా పీఠాధిపతులు సయ్యద్ షా మహ్మద్ ఆరీఫుల్లా గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా నగర ఉపాధ్యక్షులు లింగన్న శివశంకర్‌రెడ్డి, సయ్యద్ మహ్మద్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు నాదెల దస్తగిరి, నగర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి, అశోక్ కుమార్, నగర మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

# అయ్యప్ప గ్రామోత్సవానికి చెక్కభజన

కడప వైద్య విభాగం, డిసెంబరు 4, ప్రభాతవార్త:



అయ్యప్ప గ్రామోత్సవానికి చెక్క భజన, కేరళ వాయిద్యం ఏర్పాటు చేసినట్లు మణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో 99 స్టోర్ నిర్వాహకులు సాయిరాజు తమ్మిశెట్టి నాగేంద్రలు తెలిపారు. స్థానిక మృత్యుంజయకుంట శివాలయంలో జరిగిన 26వ అయ్యప్ప స్వామి గ్రామోత్సవానికి కేరళ వాయిద్యం, వరంగల్ డప్పు తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## ఐఎంఏ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమం

కడప ఏడురోడ్లు, డిసెంబరు 4, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యానికి ఓటు హక్కే పునాది. కావునా ఏ పౌరుడు దీనికి దూరం కాకూడదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మద్రాస్ రోడ్డులోని ఐఎంఏ కార్యాలయంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు ఓటు నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు అధ్యక్షులు డా.ఫరూక్ అన్నారు. ఓటు హక్కు సద్వినియోగపరచుకొని సమర్థులైన నిబద్ధత గల అభ్యర్థులను ఎన్నుకోవాలని ఐఎంఏ సభ్యులను కోరారు. అవకాశాన్ని వినియోగించుకొని కడప డాక్టర్లు, వారి కుటుంబ సభ్యులు ఓటు నమోదు చేసుకున్నారని కార్యదర్శి డా.వినయ్, కోశాధికారి డా.అవ్వారు అర్జున్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన బ్లడ్ టు లీవ్ అధినేత పవన్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## డిసెంబరు 11న రాష్ట్ర స్థాయిలో ప్రత్యామ్నాయ పార్టీల సమావేశం

– ఎల్‌జేడీ రాష్ట్ర అధ్యక్షుడు భూరంగా రత్నం

కడప ఏడురోడ్లు, డిసెంబరు 4, ప్రభాతవార్త:



నగరంలోని నాగరాజుపేటలో ఉన్న ప్రముఖ సీనియర్ నాగరాజుపేటలో ఉన్న ప్రముఖ సీనియర్ న్యాయవాది అమీన్‌పీరా కార్యాలయంలో గుంటూరు నుంచి లోక్ తాంత్రిక్ జనతాదల్ రాష్ట్ర అధ్యక్షుడు భూరంగా రత్నం ఆద్వర్యంలో ప్రత్యామ్నాయ పార్టీల సహచరుల అభ్యర్థుల సమాలోచనల చర్చ సమావేశం పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు భూరంగ రత్నం మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన గుంటూరులోని ఉండవల్లి సెంటర్‌లో ఉన్న రాజా గృహంలో ప్రత్యామ్నాయ వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుతో సమాజంలో సమానవత్వం మరియు వ్యవస్థలో అన్ని కులాలకు న్యాయమైన వాటాకు ఎన్నికల ఉద్యమం గురించి నిర్వహిస్తున్నామని, అలాగే ఓటు ఆయుదం వాడి సమాన మేలి విద్య, ఉద్యోగం, జీతాలు, వైద్యం, యాజమాన్యం, సేవల కోసం ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే వారందరికీ రాజకీయ నాయకులు, భారతీయ పార్టీలు రాష్ట్ర స్థాయిలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ సమన్వయకర్త, హైకోర్టు న్యాయవాది షేక్ అమీన్ పీరా పాల్గొన్నారు.

## మదరసాలు సన్మార్గం చూపుతాయి

కడప ఏడురోడ్లు, డిసెంబరు 4, ప్రభాతవార్త:




నగరంలోని మదరస ఏ సిరాజుల్ ఉలూం ఆధ్వ ర్యంలో నాతీయ మేహఫిల్ ఆధ్యాత్మిక భక్తి గీతాల కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేకే జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్ బాషా జన వికాస్ సేవా సమితి అధ్యక్షులు తాహిర్ చాంద్ బీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పఠాన్ మన్సూర్ అలీఖాన్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న ప్పటి నుంచి పిల్లలకు ఆధ్యాత్మిక విద్య, చెడు మార్గం నుంచి మంచి మార్గం వైపునకు మరలిస్తుందన్నారు. యువతలో మార్పు రావాలి సన్మార్గంలో నడవాలి ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించాలి. మంచిని ప్రోత్స హించు, చెడు ను దూరంగా ఉంచాలన్నారు. అనంతరం భక్తి గీతాలు ఆలపించిన అమీన్ మిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదరసే సిరాజుల్ ఉలూం వ్యవస్థాపకులు హజరత్ మౌలానా మౌల్వీ భక్తిర్ సాహెబ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు మెడికల్ క్యాంప్‌లు

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:

జిల్లాలోని దివ్యాంగ విద్యార్తులకు అవసరమైన పరికరాలను అందించుటకు నేటి నుంచి ఉచిత వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కడప కేంద్రంలోనూ 6వ తేదీన బద్వేలు, 7న పులివెందుల, 8న ప్రొద్దుటూరులో వైకల్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమీప మండలాల 18 సంవత్సరాల లోపు దివ్యాంగ విద్యార్థులు మెడికల్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మెడికల్ క్యాంప్‌లో నైపుణ్యమున్న రిమ్స్ జనరల్ ఆసుపత్రి వైద్యులు పాల్గొంటారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని దివ్యాంగుల విద్యార్థులకు అవసరమైన వినికిడి పరికరాలు, ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, రోలేటర్స్ తదితర పరికరాలు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ సమస్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నెలా వేతనాలు 1వ తేదీ చెల్లించాలని డిమాండ్ చేశారు. 010 పద్దు కింద జీతాలను ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఉపాధ్యాయుల ఖాతాల్లో వెంటనే పీఆర్సీ, డీఏ బకాయిలను వేయాలన్నారు. బోధనేతర పనులన్నీ ఉపాధ్యాయులకు బ్యాన్ చేయకుండా జనగణన, ఎన్నికల విధుల నుంచి తప్పించడం శోచనీయమన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఈశ్వరచంద్ర మాట్లాడుతూ బదిలీలు, నియామకాలు వవెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. నిర్మాణాత్మక పరీక్షల నిర్వహణ ఉన్న లోపాలను సవరించాలని డిమాండ్ చేశారు. బ్లూ ప్రింట్ ప్రకారం ఉపాధ్యాయులే ప్రశ్నాపత్రాలు తయారు చేసుకొనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏకోపాధ్యాయ పాఠశాలలన్నింటికీ రెండో పోస్టును భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు వెంకట సుబ్బయ్య, ఉమాకాంత్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగా పోటీలకు ఇరువురు విద్యార్థులు ఎంపిక

తంబళ్లపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:



యోగా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఇరువురు విద్యార్తులు ఎంపికయ్యారు. తంబళ్లపల్లె మండలం కన్నుమడుగు హైస్కూల్లో 7వ తరగతి చదువుతున్న చరణ్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డిలు యోగాలో ప్రతిభ కనబరుస్తూ వచ్చారు. నవంబరు 25న తిరుపతి రామచంద్రాపురం హైస్కూల్లో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలలో వారు ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని హెడ్మాస్టర్ సుబ్రమణ్యం, పీఈటీ జలజ, సర్పంచ్ శ్యామలమ్మ, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ కార్యక్రమానికి పిలుపు

జమ్మలమడుగు, డిసెంబరు 4, ప్రభాతవార్త:



ముద్దనూరు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఈనెల 5వ తేదీ నుంచి 9 వరకు తెలంగాణ రాష్ట్రంలోని రాజేందర్‌నగర్‌లో ఉన్న జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అన్ని విషయాలు సమగ్రంగా తెలుసుకొని రైతులకు మరింత సేవలు చేస్తానని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి ఎంపిక చేసిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నీటిపారుదలశాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్జీవో సంఘం నేతలు

కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:



నీటిపారుదల శాఖామాత్యులు అంబటి రాంబాబును ఆదివారం కడప రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏపీ ఎన్జీవో నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రిని కలిసిన వారిలో ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, కార్యదర్శి డి.రవికుమార్, జిల్లా నాయకులు శ్రీనివాసులు, నరసింహారెడ్డి, నగర అధ్యక్షులు చిన్నయ్య, కార్యదర్శి సైలేశ్వరరెడ్డి, సిటీ నాయకులు శ్రీను, పద్మనాభం, నాగార్జున, గౌస్ ఉన్నారు.

## ఘనంగా గానగంధర్వులు ఘంటసాల శతజయంతి ఉత్సవం

కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:



గాన గంధర్వులు ఘంటసాల శత జయంతి సందర్భంగా శ్రీవైష్ణవ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కడప నెహ్రూ పార్కులోని ఘంటసాల విగ్రహా నికి పూలమాల వేసి స్వరాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మచ్చా నరసింహాచార్య మాట్లాడుతూ సృష్ణి ఉన్నంత వరకు ఘంటసాల పాట ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. గౌరవ అధ్యక్షులు డా.కె.గోపినాథ్ మాట్లాడుతూ సాహిత్యం ప్రజలకు తెలిసేలా చేసింది ఘంటసాల పాటే అని కొనియాడారు. అనంతరం కళాపిపాసి, కళాకారుల పక్షపాతి డా.కె.గోపినాథ్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రఘురాం, రామానుజాచార్యులు, సురేంద్ర, అబ్దుల్ రాయల్, కరీముల్లా, కళాకారులు పాల్గొన్నారు.

### మధుర గాయకులు ఘంటసాలకు నివాళి అర్పించిన సంగీత విద్యార్థులు



ఘంటసాల శతజయంతి సందర్భంగా శ్రీహరి డిగ్రీ కళాశాలలో గురువులు వెంకటేవ్వర్లు, సుబ్బరాయుడు, కర్నాటక సంగీతం, కీబోర్డు అభ్యసిస్తున్న విద్యార్థులు ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గన నివాళులు అర్పించారు. అనంతరం అందరూ కలిసి ఘంటసాల మధుర గీతాలను ఆలపించారు. ఘంటసాల గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో డా.పార్వతి, గౌరీశంకర్, సంగీత విద్యార్థులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్‌డే క్యాంపుకు శ్రీజ్ఞానాంభిక కళాశాల విద్యార్థి ఎంపిక

మదనపల్లెక్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో గత నెల 29న గుజరాత్‌లోని ఆనంద్‌జిల్లాలో వల్లబ విద్యానగర్‌లో సర్దార్ వల్లబాయ్ పటేల్ విశ్వ విద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఫ్రీ ఆర్‌డిసి (రిపబ్లిక్ క్యాంపు)కు మదనపల్లె జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికయ్యారు. ఈ శిక్షణ తరగతులు ఏడు రోజులు పాటు నిర్వహించగా అందులో జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో ద్వితీయ బిసిఏ చదువుతున్న బి.శశికుమార్ ఎంపికఅయ్యారు. ఎంపికైన విద్యార్తిని విద్యాసంస్థల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ రాఘవేంద్ర,అధ్యాపకులు అభినందించారు.

## జగనన్న ప్రభుత్వంలోని బిసిలకు ప్రాధాన్యత

వైఎస్ఆర్‌సిపి బిసినాయకులు వెల్లడి

కురబలకోట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

జగనన్న ప్రభుత్వం బిసిలకు ప్రాధాన్యత కల్పించిందని వైకాపా బిసి నాయకులు రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్ర, ఎంపిపి దస్తగిరి, జడ్పిటిసి రామచంద్రయాదవ్‌లు తెలిపారు. ఆదివారం అంగళ్ళులోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో స్తానిక విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 136బిసికులాల్లోని బిసిలకు 56కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల్లో అధికశాతం పదవులు వారికే కల్పించడం జరిగిందన్నారు. బిసిలు రాజకీయ, ఆర్థిక, సామాజిక పరంగా అభివృద్ధి చేయాలని సిఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు. మంత్రి వర్గంలో 11మందికి స్థానం కల్పించాలని రాజ్యసభలో సగంమందికి ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. 40ఏళ్ల టిడిపి హాయంలో మంత్రి వర్గంలో ముగ్గరికే స్తానం కలి ్పంచారని వారు గుర్తు చేశారు. టిడిపి హాయంలో వారికి ప్రత్యేకంగా చేసింది ఏమీ లేదని వారు ఆరోపించారు. ఈనెల 7న విజయవాడలో నిర్వహించే బిసి జయహోమహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సర్పంచ్ శ్రీనివాసులు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమంపై నిర్లక్ష్యం తగదు

– తహసీల్దార్ కళావతి

తంబళ్లపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:




ఓటరు నమోదు కార్యక్రమంలో నిర్లక్ష్యం తగదని సిబ్బందిని తహసీల్దార్ కళావతి హెచ్చరించారు. ఆదివారం ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా పలు పోలింగ్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆమె ఉదయం 53, 54, 47, 64 పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు కార్యక్రమంపై సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడానికి వారి ఆధార్ కార్డు లింక్ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 1,44,244 మంది ఓటర్ల ఆధార్ లింకుతో నమోదు చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె మండలంలో 21,735 మంది ఓటర్లు, ములకల చెరువు మండలంలో 27496, పెద్దమండెం మండలంలో 19898, పీటీఎం మండలంలో 23157, బి.కొత్తకోటలో 29819, కురబలకోటలో 22138 మంది ఓటర్లుగా నమోదు అయినట్లు చెప్పారు. త్వరలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడానికి బీఎల్ఓలు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, కార్యదర్శుల సహకారంతో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. తహసీల్దార్ వెంట కంప్యూటర్ ఆపరేటర్లు దినకర్, కిశోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శరైతుకు రాజకీయ నాయకులు ఘననివాళి

సీనియర్ విలేకరి రాజుకు పితృవియోగం

రామసముద్రం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన ఆదర్శరైతు శంకర్‌రాజు మృతి చెందడంతో పలువురు టిడిపి, వైకాపా, బిజెపి, జనసేన నాయకులు ఘన నివాళులర్పించారు. మండలంలో సీనియర్ విలేకర్లు వివి.రాజు, వేణుగోపాల్ రాజులు శంకర్‌రాజుకు కుమారులు. రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన శంకర్‌రాజు మృతి చెందడంతో రాజుకు పితృవియోగం కలిగింది. ఈయన కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుతుండేవారు. ఈయన మృతికి బి.నరేష్‌కుమార్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, జయరామ్‌నాయుడు, రాజంపేట పార్లమెంటు నియోజకవ్గ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు విజయగౌడ్, మాజీ మండల అధ్యక్షులు క్రిష్ణంరాజు, ఎస్‌సి రాష్ట్ర నాయకులు శివశంకర్, శ్రీరాములు, పెంచుపాడు స్వామి, రాజేష్,స్వామి, తెలుగుయువత నాయకులు బాబాజాన్, మహబూబ్‌బాషా, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, బోయకొండ మెంబర్ కనుగొండ, రాటకొండ మధుబాబు, సాయిశేఖర్‌రెడ్డి, జనసేన నాయకులు రాందాస్‌చౌదరి, మదనపల్లె ప్రింట్‌అండ్‌ఎలక్ట్రానిక్స్ చెందిన జర్నలిస్టులు తిరుమలరెడ్డిపల్లెలోని వివి.రాజు నివాసానికి వెళ్ళి పరామర్శించారు.

## విద్యార్థులకు ప్రథమ చికిత్సలపై అవగాహన ఎంతో అవసరం

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్

కలికిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



ప్రథమ చికిత్సలపై విద్యార్థులకు అవగాహన ఎంతో అవసరమని జేఎన్‌టియు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ప్రొపెసర్ డాక్టర్ కె.అపర్ణ అన్నారు. జేఎన్‌టియు కళాశాలలో ప్రిన్సిపాల్ పివి.సత్యనారాయణ ఆదేశాల మేరకు యూత్ రెడ్‌క్రాస్ వారి ప్రోత్సాహంతో విద్యార్థులకు ప్రథమ చికిత్సలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్‌యూత్ సభ్యులు ప్రమాదాలు జరిగినపుడు ప్రథమ చికిత్సలు ఎలా చేయాలి, ప్రమాదాలు ఎలా నివారించాలి, ప్రమాదంలో ఉన్న వ్యక్తులను ఎలా కాపాడాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ సుభాష్, కళాశాలలోని వివిధ విభాగాల అధ్యాపకులు, రెడ్‌క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసి మహాసభను విజయవంతం చేయాలి

జడ్పిటిసి పద్మజలోకవర్ధన్

కలికిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

విజయవాడలో ఈనెల 7న వైఎస్ఆర్ పార్టీ జయహో బిసి మహాసభ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి బిసిలంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ కోరారు.ఆదివారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వెనుకబడిన కులాల వారిని ఆదుకునేందుకు విజయవాడలో ఈనెల 7న ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్‌లో జయహో బిసి సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బిసిలు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## పవన్ కళ్యాన్‌ను సిఎం చేయడమే లక్ష్యం

జనసేన పార్టీ మైఫోర్స్ మహేష్

మదనపల్లెక్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

పవన్ కళ్యాణ్‌ను సిఎం చేయడమే ముఖ్యలక్ష్యంగా పెట్టుకొన్నామని జనసేన పార్టీ మైపోర్స్ మహేష్ అన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీలో 100మంది విద్యార్థులు చేరారు. వీరిందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఆశిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతం కోసం జనసేన పేరుతో నిర్వహి స్తున్న పాదయాత్రల్లో విద్యార్థులు పాల్గొని ప్రజల మస్యలపై పోరాటం చేస్తున్నా కార్యక్రమంలో అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు నాగేంద్ర, హర్ష, సోను, భరద్వాజ్, నరేంద్ర, నికేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి పూజలు

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:



మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ ఛైర్మన్ సామాన్ నర్సింహారెడ్డి, ఈవో రవీంద్ర భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కార్మికులు ఐక్యంగా పోరాడాలి

మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ఆటో కార్మికులందరూ ఐక్యంగా పోరాడినప్పుడే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు హరిశర్మ పిలుపునిచ్చారు. మదనపల్లెలోని రింగురోడ్డులోని సిఐటియు హనుమాన్ ఆటోస్టాండును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న పెట్రోల్, డీజల్‌లతో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇలాంటి ఎన్నో సమస్యలు పరిష్కారం కోసం ఆటో కార్మికులు కలసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యమ్రకంలో ఆటో కార్మిక సీనియర్ నాయకులు చిన్నిక్రిష్ణ, మాయాబజార్ ఆటోస్టాండ్ కార్యదర్శి జగదీష్, రింగురోడ్డు ఆటోస్టాండ్ అధ్యక్షులు ఎల్లప్పను, 5గురుని కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈనెల 11న జరిగే ఆటోడ్రైవర్ సంఘం మహాసభను జయప్రదం చేయాలని తీర్మానించారు.

## పోలింగ్ బూతుల్లో అన్ని సౌకర్యాలు కల్పించండి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



పోలీంగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ పరిశీలించారు. ఈ స ందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా వారికి కనీస సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్లు కల్పించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఓటింగ్ నమోదు కార్యక్రమంలో కూడా బిఎల్‌ఓలు తీవ్రంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

## మహాల్‌లో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం విజయవంతం

కలికిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



మండలంలోని మహాల్ పంచాయితీలో ఆదివారం కలికిరి మండలం ఐ టిడిపి అధ్యక్షులు షబ్బీర్‌హుస్సేన్ మండల టిడిపి మైనార్టీ అధ్యక్షులు మున్వర్‌అలిల ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. మహాల్‌లోని హాజరత్ సయ్యద్‌మొదీన్‌షా దర్గాలో ప్రార్థనలు నిర్వ హించి అనంతరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైసిపి ప్రభుత్వం ప్రజలకు నష్టం చేకూర్చుతున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐ టిడిపి అధ్యక్షులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిల ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి యువ నాయకులు అరుణ్‌కుమార్, సర్వరా, తమ్మీఖాన్, కిరణ్, మాజీ సర్పంచ్ మహమ్మద్‌ఆలీ, ముభారక్ బాషా, లక్ష్మీనారాయణ, ఖాన్, మండల టిడిపి యువనాయకులు హరిలు పాల్గొన్నారు.

## ముస్లింలు ఐక్యమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, డిసెంబర్ 4 ప్రభాతవార్త :



ముస్లింలు ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. ఆదివారం ముస్లింల ఐక్య వేదిక పేరుతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ముస్లిం సోదరులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ళ పాలనలో ముస్లింల అభ్యున్నతికి కోసం ఎంతో కృషి చేశానన్నారు. దేశంలో ముస్లింలు చాలా వెనుకబడి ఉన్నారని సమాజంలో ముస్లింల రాజకీయంగా ఆర్థికంగా ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపి ఎన్‌జిఓ ఆధ్వర్యంలో కిడ్నీ శిబిరం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :

ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ ఆధ్వర్యంలో మదనల్లె ఎన్‌జిఓహోంలో ఆద్య హాస్పిటల్ కిడ్నీస్ కేర్ సెంటర్ డాక్టర్ సనత్‌రెడ్డిచే ఉచిత కిడ్ని శిబిరం ఉదయం 10.30గంటలకు ప్రారంభించినట్లు తెలిపారు. ఉచిత కిడ్నీ ఆరోగ్య శిబిరం నందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు 100మందికి ఉచితంగా చికిత్స చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఓ ట్రెజరర్ ప్రసాద్‌నాయక్, ఉపాధ్యక్షులు ఆది వెంకటేశ్వర్లు, విజయకుమార్‌రెడ్డి, రెడ్డిప్రకాష్, వీరాంజనేయులు, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు.

# పట్టణంలో పందుల సంచారంతో తప్పని తిప్పలు

రాధాకృష్ణ నగర్ పాఠశాల వద్ద లోపించిన పారిశుద్ధ్యం

మురికి నీటిలోనే విద్యార్థుల రాకపోకలు

పాఠశాల వద్ద పరిశుభ్రం చేయించాలంటున్న తల్లిదండ్రులు



బద్వేలు అర్బన్, డిసెంబరు 04 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో ఎక్కడ చూసినా పందుల సంచారం రోజు రోజుకూ అధికమవుతుందని, పందులను దూరంగా తరలించాలంటూ పలువురు ప్రజలు సంబంధిత నాయకులు, అధికారులకు విన్నవించుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రాధాకృష్ణ నగర్ ఎంపీపీ పాఠశాల వద్ద పారిశుద్ధ్యం లోపించడంతో విద్యార్థులు పాఠశాలకు రావాలంటే మురికి నీటిలోనే రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎంపీపీ ప్రభుత్వ పాఠశాల, రాధాకృష్ణ నగర్‌లో సుమారు 200 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రతి రోజూ ఆ రహదారిలో విద్యార్థులు రావాలంటే రోడ్డుపైన పూర్తిస్థాయిలో స్తంభించిన మురికి నీటిలోనే రాకపోకలు చేస్తుండడం వలన ఎక్కడ ఎటువంటి అనారోగ్యాలకు గురవుతామో అనే భయాందోళనకు గురికావలసిన పరిస్థితిలో విద్యార్థులు ఉన్నారు. పాఠశాల వద్ద విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాల్సిన అధికారులు అక్కడ పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు చొరవచూపడం లేదంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు సంభవిస్తున్నాయని, ఇటువంటి సమయంలో పాఠశాల వద్ద మురికి నీరు రోడ్డుపైనే స్తంభించడం పట్ల అక్కడ వాలిన దోమలు విద్యార్థులను కుట్టడంతో ఎక్కడ వ్యాధులకు గురవుతారో అనే భయాందోళనకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే పందులు, కుక్కల సంచారం పాఠశాల వద్ద అధికంగా ఉందని, వాటి పట్ల విద్యార్థులు భయాందోళనకు గురికావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల వద్ద స్తంభించిన మురికి నీటిని తొలగింపచేసి పందులు, కుక్కలను దూరంగా తరలించేలా చర్యలు తీసుకోవాలని వాపోతున్నారు.

**విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు ఏర్పాటుచేయాలి :**

మున్సిపాలిటీ పరిధిలోని రాధాకృష్ణ నగర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అక్కడ విద్యార్థులకు పాఠశాలకు పక్కనే మురికి నీరంతా స్తంభించి దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించాల్సిన అధికారులు కనీసం పాఠశాల ఆనుకొని స్తంభించిన మురికి నీటిని తొలగించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, ఇప్పటికైనా పాఠశాల వద్ద స్తంభించిన మురికి నీటిని తొలగించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.



– ఎల్.సురేష్, రాధాకృష్ణ నగర్ వాసి.

**పందులను బయటికి తరలించాలి :**



మున్సిపాలిటీ పరిధిలోని అమ్మవారిశాల వీధి, మెయిన్ బజారులో రోజు రోజుకూ పందుల సంచారం అధికమవుతోంది. అలాగే పందులకు తోడు వీధి కుక్కలు ఎక్కువ కావడంతో ఆ ప్రాంతంలో చిన్న పిల్లలు బయటికి రావాలంటే భయబ్రాంతులకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల కాలంలో నెల రోజుల లోపే సుమారు 80 మంది పైగా కుక్క కాటుకు గురై తీవ్ర గాయాలైన సంఘటనలు కూడా బద్వేలులో చోటు చేసుకున్నాయి. ప్రాణాంతకమైన వ్యాధులకు కారణమవుతున్న పందులను, కుక్కలను సంబంధించిన అధికారులు బయటికి తరలించేందుకు చొరవ చూపాలి. చిన్న పిల్లలు బయటికి రావాలంటేనే పందులు, కుక్కలతో భయాందోళనకు గురికావలసిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పందులు, కుక్కలపైన ప్రత్యేక దృష్టిపెట్టి ఊరి బయటికి తరలించాలి.

– బెస్తవేముల శ్రీనివాసులు, మెయిన్ బజారు, బద్వేలు.

## పాదయాత్ర విజయానికి కృషి చేయాలి

**– మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి**

**జమ్మలమడుగు, డిసెంబరు 4, ప్రభాతవార్త:**



భారత కమ్యూనిస్టు పార్టీ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం ఈనెల 9వ తేద నుంచి పాదయాత్ర ప్రారంభిస్తుందని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా నేత దేవగుడి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం రమణారెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమ కోసం పాదయాత్ర చేస్తున్న సీపీఐ నాయకులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో పాటు కడప జిల్లా ఖ్యాతి కోసం బ్రాహ్మణి ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన చేశారన్నారు. దురదృష్టవశాత్తు ఆయన మరణించడం, మరణానంతరం అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రులు పరిశ్రమ నిర్మాణంను కొనసాగించలేకపోయారన్నారు. సీపీఐ పార్టీ నాయకులు ఒక అడుగు ముందుకేసి కన్యతీర్థం నుంచి పాదయాత్ర చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. కావునా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర, కార్యవర్గ సభ్యులు రామయ్య, సుబ్బారెడ్డి, సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి శివనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, డీవైఎఫ్ఐ శివకుమార్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మిడతూరు ప్రసాద్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన ముగ్గురు అయ్యప్ప భక్తులు శబరిమల యాత్ర

**పెండ్లిమర్రి, డిసెంబరు 4, ప్రభాతవార్త:**



మండలంలోని అయ్యప్పస్వాములు అర్జునస్వామి, విజయ్‌స్వామి, రామూ స్వాములు ఆదివారం శబరిమలకు వెల్లటూరు చెన్నకేశవ స్వామి ఆలయం నుంచి పాదయాత్ర ద్వారా బయలుదేరారు. గురుస్వాములు నాగమల్లారెడ్డి, నాగభూషణంరెడ్డి, సుబ్బరాయుడు, రమణారెడ్డి, వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు పాదయాత్రగా వెళ్తున్న స్వాములు ముగ్గురు క్షేమంగా శబమరిమలకు చేరుకొని ఎటువంటి ఆటంకాలు లేకుండా అయ్యప్ప దర్శనభాగ్యం పొందాలని కోరుకున్నారు.

## నాగేంద్ర యాదవ్ కుటుంబానికి మానవతా చేయూత

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:**

మండలంలోని గంగనపల్లికి చెందిన సీఆర్పీ నాగేంద్ర యాదవ్‌కు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఎంఆర్‌సీ కార్యాలయంలో ఎంఈఓ చక్రే నాయక్ అధ్యక్షత సంస్కరణ సభను ఆదివారం స్థానిక నలంద హైస్కూల్లో ఈ మధ్య కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేంద్ర యాదవ్‌కు సంస్మరణ సభ నిర్వహించి మానవతా సభ్యులు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు రూ.20వేలు నగదు అందించారు. ఈ సందర్భంగా మానవతా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ యాదవ్, ఛైర్మన్ సుబ్రమణ్యం చేతుల మీదుగా ఈ నగదు నాగేంద్ర యాదవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఐక్యూ సినిమా పాట రచయితగా మంచి పేరు సంపాదించుకొని సినిమా రిలీజ్ కాకముందే నాగేంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీధర్, జనార్ధన్, శ్రీను, మానవతా సభ్యులు రామాంజనేయులు, హెచ్‌సీ శ్రీనివాసులు, రామకృష్ణ, సుబ్బారెడ్డి, కోఛైర్మన్ శివశంకర్‌రెడ్డి, న్యాయవాది బాలాజీరెడ్డి, సినిమా డైరెక్టర్ శ్రీనివాసులు, హీరో సాయి చరణ్, మానవతా సభ్యులు పాల్గొన్నారు.

## కడప నగరానికి విచ్చేసిన విశాఖ శ్రీశారదా పీఠం ఉత్తరాధికారి

**కడప కార్పొరేషన్, డిసెంబరు 4, ప్రభాతవార్త:**



విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీశ్రీశ్రీ స్వాత్మందేంద్ర సరస్వతి స్వామి వారు స్వధర్మ వాహిని ప్రచార యాత్రలో భాగంగా కడప నగరానికి విచ్చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కాలనీలో కాంట్రాక్టర్ అందూరి ప్రసాద్‌రెడ్డి, అందరి రాజగోపాల్‌రెడ్డిల గృహం నందు స్వామి వారు వేద మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకం నిర్వహించారు. పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జి.ఉమాదేవి, మహిళలు, పెద్దలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవం

**అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు**

**బద్వేలు, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



పట్టణంలోని రాజుగారి వీధిలో వెలసిన సత్తెమ్మ తల్లి దేవాలయంలో గౌనిపురం సత్యమూర్తి రాజు, గౌనిపురం శివ కుమార్ రాజు, గౌనిపురం శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో జాతర మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం పలువురు మహిళలు అమ్మవారికి ప్రత్యేక పొంగళ్లు సమర్పించి భక్తి శ్రద్ధలతో కాయా కర్పూరం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. సత్తెమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని తిలకించేందుకు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ విశేష సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులకు గౌనిపురం కుటుంబ సభ్యులు శివ కుమార్ రాజు, సత్యమూర్తి రాజు, శ్రీనివాస రాజు ప్రత్యేక అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ పూనిపర్తి ఉమ, ఇన్‌ఛార్జ్ పూనిపర్తి అనిల్ కుమార్ రాజు, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, వల్లెరవారిపల్లె కృష్ణా రెడ్డితో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా పెట్టాలి

**వేంపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త :**



పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటు మార్ఫింగ్ తీసుకువచ్చారని, దీనిపై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా పెట్టి, అనర్హుల ఓట్లను తొలగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జి.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎస్టీయూఏపీ కార్యాలయంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఇల్లా కమిటి సభ్యులు ఎం.పాపిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిశ్రీనివాసులు, వేంపల్లె మండల గౌరవాధ్యక్షుడు వన్నూరు బాషా, మండల గౌరవాధ్యక్షుడు వన్నూరు బాషా, రామకృష్ణారెడ్డి, ఎస్టీయూ ఏపీ నాయకులు రాజశేఖర్, రంగారెడ్డి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, ఎంపిల సహకారంతో మసీదు, స్మశానవాటిక అభివృద్ధికి కృషి

**సంబేపల్లి.డిసెంబర్ 04 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సిపి స్థానిక ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి సహకారంతో మసీదు, స్మ శానవాటికల అభివృద్ధికి కృషి చేస్తామని వైసిపి మైనార్టీ నేత బేపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు. ఆదివారం సంబేపల్లి మండలం దుద్యాల ఎంపిటిసి వెంకట్రామిరెడ్డి ఆద్వర్యంలో అభివృద్ధి కమిటి సభ్యులు బేపారి మహమ్మద్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ అన్నాసలీంలు పర్యటించారు. ఈ సం దర్భంగా ముస్లీం మైనార్టీ సోదరులు మసీదు మరమ్మత్తులకు సహాయ సహకారా లు అందజేయాలని వారికి విన్నవించారు. అదే విధంగా రోడ్డు పక్కనే ఉన్న స్మశా నవాటికకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరడం జరగింది. ఇందుకు స్పందించిన సభ్యులు దేవాలయాలు, మసీదులు, చర్చిల అభివృద్ధి కోసం జగనన్న ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రార్ధనా మందిరాలు అభివృద్ధికి ఎంపి, ఎమ్మెల్యే ప్రత్యేకమైన చొరవ చూపు తున్నారని వారు వివరించారు.

## పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులు నాగార్జునరెడ్డికి సత్కారం

**బద్వేలు అర్బన్, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డిని సత్య ప్రసాద్ హాస్పిటల్ డా॥ సత్య ప్రసాద్, దొంతా వెంకటేశ్వర్లు, ఉట్టి నాగార్జున, బత్తుల శివ కోటయ్య, బత్తుల వెంకటయ్య, తిరుపతయ్య లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం డా॥ సత్య ప్రసాద్, గౌడ్ సంఘం అధ్యక్షులు దొంతా రామయ్యలు మాట్లాడుతూ వైఎస్సార్ సిపి పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తూ ఇటీవల జరిగిన అన్ని ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సేవలను గుర్తించి పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ సలహాదారులుగా నియమించడం ఎంతో సంతోషకరం అని, భవిష్యత్తులో ఇటువంటి పదవులు రాష్ట్ర స్థాయిలో మరెన్నో అలంకరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, శివాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ శంకర్ రెడ్డి, పుల్లారెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ఉద్యోగము లేదు, పరిశ్రమ లేదు

**చిన్నమండెం.డిసెంబర్ 04 ప్రభాతవార్త**



రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ చిన్నమండెం అధ్యక్షులు నరసింహారెడ్డి ఆదివారం పెద్ద ఎత్తున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి చిన్నమండెం మండలం కొత్తపల్లి గ్రామం దిన్నెమీదపల్లి నందు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలసి ఇంతవరకు పెరిగిన నిత్యవసర సరుకులు ధరలపై నిర్వహిస్తూ వచ్చిన బాదుడే బాదుడుకు అదనంగా ఇప్పుడు ఈ కార్యమ్రకం నిర్వహిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిస్తూ వస్తున్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తుల ధరలు, గ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించడం లేదని రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి జగన్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి, విద్యుత్ చార్జీలు పెంచడం ఇంటి పన్నులు కూడా భారీగా పెంచడంతో పేద మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. యువతకు గత మూడన్నారేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్క ఉద్యోగమైనా ఇవ్వలేదని ఒక్క పరిశ్రమ కూడా స్థాపించలేదని ఉన్నవి కూడా వెళ్లిపోయే పరిస్థితులున్నాయని దీంతో యువతకు ఉద్యోగాలు లేకపోగా అనేక మందికి ఉన్న ఉద్యోగాలు కూడా పోయాయని రమేష్‌కుమార్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవం వస్తుందని ప్రజలు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారని వైసిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పే దానికి సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వం నాయకులు భూ కబ్జాలకు పాల్పడడం బెదిరించడం అవసరమైతే పోలీస్ కేసులు పెట్టించడం ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం వీరు చేస్తున్న అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట కార్యనిర్వాహక కార్యదర్శి అమర్‌నాధరెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాసిత్‌ఖాన్, తెలుగురైతు సంఘం అధ్యక్షుడు దేవగోపాలనాయుడు, చిన్నమండెం గ్రామ అధ్యక్షుడు సిరాజ్ అలీఖాన్, దేవగుడిపల్లి మాజీ సర్పంచ్ మల్లిఖార్జున, వెంకటాద్రి, రామచంద్ర, వెంకరమణ, రమణయ్య, రెడ్డెయ్య, రఘునాధ, ఈశ్వరయ్య, ఆవుల మోహన, ఆవుల విశ్వనాధ, నాగరాజ, ఆవుల రామయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో యువకుడు హల్‌చల్


**– చికెన్ షాప్ యజమానిని చితక్కొట్టిన యువకుడు**

**కడప క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త:**

నగరం రవీంద్రనగర్‌లో ఓ యువకుడు మద్యం సేవించి వీరంగం సృష్టించాడు. చికెన్ షాపు నిర్వాహకుడు తెల్లవారుజామున షాపు తెరుస్తుండగా ఆ యువకుడు అక్కడికి వచ్చి అతన్ని చితక్కొట్టాడు. అడ్డు వచ్చిన వారిపై ఽకూడా దురుసుగా ప్రవర్తించాడు. రవీంద్రనగర్‌కు చెందిన షేక్ హాజీ ఆదివారం కావడంతో తెల్లవారుజామున తన చికెన్ దుకాణాన్ని తెరిచేందుకు వచ్చాడు. అప్పటికే అదే ప్రాంతానికి చెందిన బద్రి అనే యువకుడు ఫుల్‌గా మద్యం సేవించడంతో పాటు గంజాయి తాగి రోడ్డుపై వచ్చి పోయే వారిపై దురుసుగా ప్రవర్తించాడు. అదే సమయంలో షాపు యజమాని తెరుస్తున్న హాజీని సైతం దురుసుగా మాట్లాడి దాడి చేశాడు. షాపులోని సీసీ కెమెరాలో దాడి ఘటన రికార్డు అయింది. తాలూకా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే బద్రి అనే యువకుడు పరారయ్యాడు.

## సమాన పనికి సమాన వేతనం ఇచ్చే వరకు ఆందోళనలు చేపడతాం

**ఓబులవారిపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త:**



ఏపీఎండీసీ సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం పంపిణీ చేసేంత వరకు పోరాటాల కమిటీ డిమాండ్ చేస్తూ ఉంటుందని కన్వీనర్ రేకుల కుంట వెంకటేష్ అన్నారు. మంగంపేట బ్రాంచ్‌లో 535 మంది కార్మికులకు సమాన పనికి సమాన వేతనం 12(3) అగ్రిమెంటు ప్రకారం ప్రతి ఒక్క కార్మికుడికి సమాన పనికి సమాన వేతనం అందించి న్యాయం చేయాలని ఈ పోరాటాలు భోజన విరామ సమయంలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని వారి నిరసన తెలిపారు. అన్ని విధాలా సంస్థకు న్యాయపరంగా తమ డిమాండ్లను తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## అనాథల మధ్య చంద్ర ఓబుళరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**వేంపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త :**



వేంపల్లె మండల వైకాపా కన్వీనరు, ఏపీఐఐసీ డైరెక్టరు కల్లూరి చంద్ర ఓబుళరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయన పుట్టినరోజుల వేడుకలను మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ముత్యాల ఆంజనేయులు, చంద్రశేఖర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఎస్సీ మండల నాయకుడు కమతంరాజా, భారతి, ర్నలిస్టులు, మదర్‌థెరిస్సా నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య, తదితరులు హాజరయ్యారు. భారీ కేకు కట్‌చేసి వృద్ధులకు పంచిపెట్టారు. మీ మధ్య మా నాయకుడు చంద్ర ఓబుళరెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాబు, రమణ, ప్రసాద్, శివ, అంజి, బికారి, ప్రసాద్‌అమీర్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర శ్రవణానంద భరితం ఘంటసాల గానం

**బద్వేలు అర్బన్, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



శతాబ్ది గాయకులు పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు శత జయంతి సందర్భంగా స్థానిక పద్మశ్రీ ఘంటసాల లలిత కళా పరిషత్ సంస్థ మరియు సంగీత విద్యాలయం నిర్వాహక కళా సేవా సంస్థ పద్మశ్రీ ఘంటసాల లలిత కళా పరిషత్ కార్యాలయంలో సంగీత విద్యాలయం నందు మహా గాయకుని శత జయంతి వేడుకలు నిర్వహించారు. తెలుగు ప్రేక్షకుల ఆరాధ్య గాయకుడైన ఘంటసాల ప్రతి తెలుగువారికి గానంపై విస్తృత ఆసక్తి కలిగించే స్ఫూర్తిదాతగా లెక్కకు మించి గానాలు చేసిన గాయకులుగా, వర్ధమాన గాయకులుగా తీర్చిదిద్దిన, తీర్చిదిద్దుతున్న నిరంతర గాన కళారూప కర్త ఘంటసాల అని వారు కొనియాడారు. తెలుగు సినీ పరిశ్రమ వేళ్ళూనుకున్న తొలి తరాల నాడే ఘంటసాల సంగీత దర్శకుడుగా, గాయకుడుగా అనన్యమైన ప్రతిభను చూపి అందరి ఆదరాభిమానాలు పొందడమేగాక సమకాలీన సంగీత దర్శకులుగా అందరికీ అత్యంత ప్రాధాన్యత కలిగిన గాయకుడుగా వారి సంగీత దర్శకత్వ పటిమను శాశ్వత కీర్తితో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిన సంగీత కృషీవలుడుగా సుస్థిర యశస్విగా ఘంటసాల కృషి, ప్రతిభ, అంకితభావం సుసంపన్నము, అందరికీ మార్గదర్శకం అని వారిని కీర్తించారు. తదుపరి కళాకారులు ఘంటసాలకు గానం చేసి ఆయనను మరీ మరీ స్మరించుకున్నారు.కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష, కోశాధికారు లు ఎస్.ఎస్.దావూద్, రూపరాజు ఉమామహేశ్వర రావు, సంస్థ సంగీత విద్యార్థులు, సభ్యులతో పాటు స్థానిక న్యాయవాది డి.వి.ఎస్.కృష్ణ, సీనియర్ పాత్రికేయులు గానుగపెంట నరసింహులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు బద్వేలు విద్యార్థులు ఎంపిక

**బద్వేలు అర్బన్, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



కర్నూలు నగరంలోని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో బద్వేలు దయాకర్ కరాటే అకాడమీకి చెందిన ముగ్గురు విద్యార్థులు బంగారు పతకాలు సాధించి 2023 జనవరి 20,21,22 తేదీలలో గోవాలో జరుగనున్న అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటారని కరాటే మాస్టర్ దయాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి 500 మంది విద్యార్థులు పైగా పాల్గొని కటాస్ 9-10 సంవత్సరాల విభాగంలో జడ శ్రావన్, 11,12 సంవత్సరాల విభాగంలో గంగసాని తేజ వర్ధన్ రెడ్డి, 14 సంవత్సరాల విభాగంలో బోయలకుంట్ల ఇర్ఫాన్ బంగారు పతకాలను సాధించారని, వీరిని రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ మెంబర్ రామాంజనేయులు మరియు రాష్ట్ర కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ కోల ప్రతాప్ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## 5మంది జూదరులు అరెస్ట్

**చిన్నమండెం.డిసెంబర్ 04 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నరుసుపల్లి అడవి సమీపంలో జూదం ఆడుతున్నారన్న పక్కా సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రమేష్‌బాబు, సిబ్బందితో దాడి చేసి వారి వద్ద నుంచి 51770 రూపాయలు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పాలనతో రాష్ట్రం అధోగతి

**సంబేపల్లి.డిసెంబర్ 04 ప్రభాతవార్త**



జగన్‌మోహన్‌రెడ్డి చేతగాని పరిపాలనతో రాష్ట్రం అదోగతి అయిపోయిందని సంబేపల్లి మాజీ జెడ్‌పిటిసి నరసారెడ్డి అన్నారు. ఆదివారం మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని రాయచోటి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం సంబేపల్లి మండలం శెట్టిపల్లి గ్రామం నందు క్లస్టర్ ఇంచార్జ్ విష్ణువర్దన్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి వైసిపి ఆలంభిస్తున్న వైఖరి వల్ల రాష్ట్ర మొత్తం ఈరోజు రోడ్డున పడ్డ పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో పేదవారిని టార్గెట్ చేశారన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి మరోపక్క ధరలు పెంచి పేదవారి నడ్డివిరిచారన్నారు. అందుకు నిరసనగా ఇందే ఖర్మ మన రాష్ట్రానికి అని ప్రతి ఒక్కరు బాధపడుతున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వారు చేసిన అరాచకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి మండల టీడిపి అద్యక్షులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## రబీ పంటలకు సన్నద్ధం

**– వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య**

**బద్వేలు రూరల్, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె) లో రబీ సీజన్‌కు సంబంధించి రైతులు అప్రమత్తం కావాలని, పెట్టుబడి ఎక్కువ కాకుండా దిగుబడి ఎక్కువ వచ్చేలా వ్యవసాయ మెలకువలను పాటించాలని, పంట నాటిన వెంటనే రైతు భరోసా కేంద్రంలోని సంబంధిత అధికారులను సంప్రదించాలని పలు సూచనలు, సలహాలు రైతులకు తెలియజేశారు.కార్యక్రమంలో ఏటిఎం మహేంద్రేశ్వరి, ఎంపిఈవో బిందు రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన

**వేంపల్లె, డిసెంబరు 4, ప్రభాతవార్త :**



వేంపల్లె శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం అవోపా, కడపకు చెందిన నవీన్ న్యూరోకేర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా న్యూరో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అవోపా ఉపాధ్యక్షుడు బైరిశెట్టి వెంకట సునీల్‌కుమార్ తెలిపారు. కడపకు చెందిన వైద్యులు నవీన్‌ప్రసాద్, సతీష్‌కుమార్ రెడ్డిలచే 212మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎముకల సాంద్రత పరీక్ష, నరాల పటుత్వ పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన వైద్యులు అవోపా సభ్యులు మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అవోపా సలహారులు రాయవరం సురేంద్ర, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వడ్లకుంట రాజారావు, గండి దేవస్థాన ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్, గండి శ్రీవాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు రాయవరం శివరావు, వేంపల్లె అవోపా సెక్రెటరీ మద్దాల రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యులు రాయవరం ద్వారక, శ్రీకాకుళ మధుసూధన్‌గుప్తా, కొప్పరపు శ్రీనివాసులు, మేడా ప్రదీప్, నిచ్చెనమెట్ల కృష్ణ, పోలేపల్లె సాయి, దారా మధుకర్, జిల్లా అవోపా సలహాదారుడు దొంతు సతీష్, ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు బైరిశెట్టి బాలగంగాధర్, దొంతు సుమన్, తోటంశెట్టి నవీన్‌కుమార్, పోలేపల్లె అంజి, దారా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు అందించాలి

**– ఏపిఎస్ ఆర్టీసి డిఎం శ్రీనివాస్**

**బద్వేలు రూరల్, డిసెంబరు 04 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బద్వేలు ఆర్టీసి బస్టాండ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు, అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి దివ్యాంగులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్కరూ పోరాడటానికి సిద్ధంగా ఉండాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు, పట్టణ అధ్యక్షులు రఫి అన్నారు. ర్యాలీ అనంతరం ఆర్టీసి బస్టాండ్ ఆవరణంలో సభాధ్యక్షులు రఫి ఆధ్వర్యంలో సభ ఏర్పాటుచేసి ముఖ్య అతిధులుగా ఏపిఎస్ ఆర్టీసి డిఎం శ్రీనివాస్, దివ్యా హాస్పిటల్ డా॥ క్రాంతి కుమార్, 13వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ హసాన్, ఏపిఎస్ ఆర్టీసి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గుర్రన్న, డిజిహెచ్‌పిఎస్ నాయకులు డి.వి.రమణ, సంఘ గౌరవ నాయకులు జె.వెంకట సుబ్బయ్య, కాప్ రాక్స్ అడ్మిన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరపడం సాధ్యమయ్యేది కాదని బద్వేలు దివ్యాంగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో ఇంత భారీ సభ ఏర్పాటు చేసి అందరినీ ఒక వేదిక పైకి తీసుకురావడం చాలా గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘ సభ్యులు జి.బాలరాజు, మౌలాలి, హుస్సేన్, నారాయణ, ఖాదర్ బాషా, కదిరు ల్లా, అమీర్, నాగూర్ బాషా, మునీంద్ర, ప్రసన్న కుమార్, వెంకట సుబ్బయ్య (జగన్), రమణయ్య, వెంకట రమణ, సుదర్శన్, సురేంద్ర, వెంకటేష్, హనుమంత్, బాల నరసింహులు, చిన్నా, సుబ్బరాయుడు, పుల్లయ్యతో పాటు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## డ్రైనేజి కాలువ పనులకు శంఖుస్థాపన చేసిన డిసి గోవిందరెడ్డి

**పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 4ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీలోని రంపాడురోడ్డులోని 60 లక్షల రూపాయల వ్యయంతో డ్రైనేజి కాలువ పనులకు ఆదివారం ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ సిఎం. బాష, జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, పోరుమామిళ్ళ ఉపసర్పంచ్ రాళ్ళపల్లి రవికుమార్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఘనంగా నావికాదళ దినోత్సవ వేడుకలు

**బద్వేలు, డిసెంబరు 04 ప్రభాతవార్త :1,2**



ఇండియన్ నేవీ డే సందర్భంగా శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజి కళాశాల ఎన్‌సిసి నేవీ కేడెట్స్ నావికాదళ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేలు పెద్ద చెరువు ప్రాంతానికి వెళ్ళి సమీపంలోని చెత్తా చెదారాన్ని తొలగించి పరిశుభ్రం చేశారు. అనంతరం చెరువులోని పడవ ద్వారా బోటింగ్ కార్యక్రమంలో పాల్గొని, కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల పరిపాలనాధికారి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ మాట్లాడుతూ భారతదేశ రక్షణ విభాగంలో త్రివిధ దళాలలో నావికాదళానికి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఇండియన్ నేవీ సాధించిన విజయాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం డిసెంబరు 4వ తారీఖున దేశ వ్యాప్తంగా నావికాదళ దినోత్సవం నిర్వహిస్తారని తెలియజేశారు. దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తూ శత్రు సమూహాల నుండి అనుక్షణం దేశాన్ని కాపాడుతున్న సైనికుల త్యాగాలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్‌సిసి ఏఎన్‌ఓస్ నేవీ వింగ్ సబ్ లెఫ్టినెంట్ సుధాకర్ రెడ్డి, ఆర్మీ వింగ్ లెఫ్టినెంట్ బాల ఓబులేసు, ఎయిర్ వింగ్ సిటిఓ వీరేంద్ర, ఆర్మీ వింగ్ లెఫ్టినెంట్ ప్రియాంక మరియు ఎన్‌సిసి కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కడప క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త:**

కడప నగరంలోని టుటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో మాసాపేటకు చెందిన రవి(40) అనే వ్యక్తి గత నెల 19న తన కుమారుడి మోటారు సైకిల్‌లోని పెట్రోలు తీసుకొని శరీరపై పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. మద్యం సేవించి వచ్చే మృతుడు తన భార్య మార్తమ్మతో తరచూ గొడవ పడేవాడు. సంఘటన జరిగిన రోజు కూడా తన భార్యతో గొడవపడి ఈ చర్యకు పాల్పడ్డాడు. సంఘటన జరిగిన వెంటనే రవిని రిమ్స్‌లో చేర్పించి చికిత్స చేయించారు. ఈనెల 3వ తేదీ రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టుటౌన్ ఎస్సై సంజీవరాయుడు తెలిపారు.

## నగరంలో లాడ్జీల ఆకస్మిక తనిఖీ

**కడప క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ఆదివారం చిన్నచౌకు ఎస్సై ఎన్.కె.అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్నచౌకు పరిధిలోని లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉండే వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని లాడ్జీ నిర్వాహకులకు తెలిపారు.